# బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుట

ఎనిమిదవ పాఠము

## అస్తిత్వ దృష్టికోణము: మంచిగా ఉండుట

Manuscript

thirdmill
Biblical Education. For the World. For Free.

© 2012 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన, థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుంచి వ్రాతమూలకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహాయిస్తే, పునఃర్ముద్రింపబడకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపింపబడిన థర్డ్ మిలీనియం పరిచర్యలు ఒక లాభాపేక్షలేని క్రైస్తవ వ్యవస్థగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను సమకూర్చు నిమిత్తము ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

వర్తమాన కాలములో హితమైన, లేఖనానుసారమైన క్రైస్తవ నాయకత్వ శిక్షణ కొరకు ఇతోధికంగా అధికమవుతున్న విశ్వవ్యాప్త అవసరతకు ప్రతిస్పందనగా, మేము తేలికగా ఉపయోగించడానికి వీలైన, దాతల పోషణతో, బహుముఖ ప్రసార మాధ్యమముల ద్వారా ప్రయోగింపబడగల వేదపాఠ అధ్యయన శాల పాఠ్య క్రమమును ఐదు ప్రధాన భాషలలో (ఇంగ్లీష్, స్పానిష్, రష్యన్, మాండరిన్ చైనీస్, మరియు అరబిక్) సిద్ధం చేస్తున్నాము మరియు ఇది అత్యావశ్యకమైయున్నవారికి, ప్రాథమికంగా సంప్రదాయిక విద్యనభ్యసించడానికి అందుబాటులేని, లేదా ఆర్థికంగా భరించలేని క్రైస్తవ నాయకులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాము. పాఠములన్నియు రచింపబడినవి, రూపొందింపబడినవి, మరియు సంస్థలోపలే సిద్ధంచేయబడుతున్నవి, మరియు శైలి మరియు నాణ్యతలో హిస్టరీ ఛానల్©లో ప్రసారమగువాటి వలెనున్నవి. క్రైస్తవ నాయకులకు శిక్షణ నిచ్చుటకు ఈ అసమానమైన, ఖర్చుకు తగిన ఫలితమునిచ్చు పద్ధతి చాలా కార్యసార్థకమైనదై యున్నదని ప్రపంచమందంతటను రుజువయ్యింది. విద్య మరియు సజీవ వ్యంగ్య చిత్రముల ఉపయోగములో ప్రయోజనపడు విశిష్టమైన వీడియో చిత్రముల ఉత్పత్తి విషయంలో మేము టెల్లి అవార్డ్స్ గెలుచుకున్నాము, మరియు మా పాఠ్య క్రమము ప్రస్తుతము 192 కంటే ఎక్కువ దేశాలలో ప్రయోగింపబడుతుంది. థర్డ్ మిలీనియం పరిచర్యల యొక్క సాహిత్యం మొదలగు వస్తువులైన డీవీడీ, ముద్రణ, ఇంటర్నెట్, ఉపగ్రహ దూరదర్శిని ప్రసారములు, మరియు రేడియో మరియు దూరదర్శిని ప్రసారముల రూపంలో వాడబడుతున్నవి.

ఈ పరిచర్యలను గూర్చి మరియు మీరు మాతో కలసి ఎలా పరిచర్య చేయవచ్చునో తెలిసికొనగోరుచున్నట్లయితే, అదనపు సమాచారం కొరకు http://thirdmill.org ను సందర్శించండి.

# విషయ సూచిక

ఉపోద్ఘాతం ..... 1
సృష్టి ..... 2
**దేవుడు ..... 3**
ఉనికి ..... 3
మంచితనము ..... 4
**మానవత్వము ..... 6**
స్వరూపము ..... 7
ఆశీర్వాదము ..... 8
సాంస్కృతిక ఆజ్ఞ ..... 9
పతనము ..... 10
**స్వభావము ..... 11**
**చిత్తము ..... 12**
**జ్ఞానము ..... 15**
ప్రత్యక్షతను పొందుకొనుట ..... 15
ప్రత్యక్షతను అర్థము చేసుకొనుట ..... 17
ప్రత్యక్షతకు విధేయత ..... 18
విమోచనము ..... 21
**`స్వభావము ..... 22**
**చిత్తము ..... 23**
**జ్ఞానము ..... 25**
ప్రత్యక్షతను పొందుకొనుట ..... 25
ప్రత్యక్షతను అర్థము చేసుకొనుట ..... 26
ప్రత్యక్షతకు విధేయత ..... 27
ముగింపు ..... 31



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుట

ఎనిమిదవ పాఠము

అస్తిత్వ దృష్టికోణము: మంచిగా ఉండుట

## ఉపోద్ఘాతం

మధ్య యుగములలో, తత్వవేత్తలు మరియు వైజ్ఞానికులు కొన్నిసార్లు ఆల్కెమీ అను ఒక ఆచారములో పాలుపంచుకునేవారు. ఇది సీసం వంటి చౌక లోహమును బంగారము వంటి విలువైన లోహముగా మార్చుటకు చేయు ప్రయత్నమైయుండినది. అవును, సీసమును బంగారము వలె కనిపించునట్లు లేక ఇతర ద్రవ్యములతో కలిపి బంగారమును పోలియున్నట్లు చేయవచ్చు అని అల్కెమిస్ట్లకు తెలుసు. అయితే సీసమునకు నిజముగా బంగారము యొక్క గుణములు ఉండుటకు, దాని యొక్క ప్రాధమిక స్వభావములో మార్పు కలగాలని వారికి తెలిసియుండినది. అది బంగారము అవ్వవలసియుండినది.

సరే, ప్రజలకు కూడా ఇదే వర్తిస్తుంది. మన మాటలు, ఆలోచనలు మరియు క్రియలు విడదీయలేని విధముగా మన ప్రాధమిక స్వభావముతో సంబంధము కలిగియున్నవి. కాబట్టి, ఏ విధంగా అయితే సీసములో బంగారము యొక్క నిజమైన గుణములు ఉండలేవో, అలాగే భ్రష్టమైన స్వభావములుగల ప్రజలు నిజముగా మంచి కార్యములను చేయలేరు. మన కార్యములు ఎల్లప్పుడూ మన తత్వములను ప్రతిబింబిస్తాయి.

*బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుట* అను మన పాఠ్య క్రమములో ఇది ఎనిమిదవ పాఠము, మరియు దీనికి "అస్తిత్వ దృష్టికోణము: మంచిగా ఉండుట" అను శీర్షికనిచ్చాము. మంచిగా ఉండుటను గూర్చిన ఈ పాఠములో, మంచితనము మరియు మన అస్తిత్వము మధ్య ఉన్న అనుబంధమును చూస్తూ అస్తిత్వ దృష్టికోణ అన్వేషణను ఆరంభిద్దాము, మరియు మనము ఏమైయున్నామో దానికి మంచితనము ఏ విధముగా అనుబంధము కలిగియున్నది అను విషయము మీద దృష్టిపెడదాము.

మీకు జ్ఞాపకమున్నట్లయితే, ఈ పాఠములలో నైతిక వివేచనలో ఒక వ్యక్తి ఒక పరిస్థితికి దేవుని వాక్యమును అనువర్తించుట భాగమైయున్నది అను విషయము బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుటకు మన మాదిరియైయున్నది. ఈ మాదిరి ప్రతి నైతిక ప్రశ్నలోని మూడు ప్రాముఖ్యమైన అంశములను ఉద్ఘాటిస్తుంది, అవి, దేవుని వాక్యము, పరిస్థితి, మరియు నిర్ణయమును తీసుకొను వ్యక్తి.

నైతిక వివేచనలోని ఈ మూడు అంశములు ఈ పాఠములలో నైతిక విషయములను చూచుటకు మనము ఉపయోగిస్తున్న మూడు దృష్టికోణములకు అనుసంధానముగా ఉన్నాయి. నిర్దాయక దృష్టికోణము దేవుని వాక్యమును ఉద్ఘాటిస్తుంది మరియు మన బాధ్యతను గూర్చి దేవుని ప్రమాణములు ఏమి బయలుపరుస్తాయి? అనునటు వంటి ప్రశ్నలను అడుగుతుంది. నీతిశాస్త్రములోని పరిస్థితుల దృష్టికోణము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వాస్తవములు, లక్ష్యములు మరియు మాధ్యమాల మీద దృష్టి పెడుతుంది, మరియు దేవుని సంతోషపరచు లక్ష్యములను ఎలా చేరుకోవాలి? అనునటు వంటి ప్రశ్నలను అడుగుతుంది. అస్తిత్వ దృష్టికోణము మానవుల మీద, అనగా నైతిక నిర్ణయములను తీసుకొను వ్యక్తుల మీద దృష్టిపెడుతుంది. దేవుని సంతోషపరచుటకుగాను మనము ఎలా మార్పు చెందాలి? అనునటు వంటి ప్రశ్నలను ఇది అడుగుతుంది. మరియు ఎలాంటి ప్రజలు ఆయనను సంతోషపరుస్తారు? ఈ పాఠ్యక్రమములోని మిగిలిన పాఠములలో మనము ఈ అస్తిత్వ దృష్టికోణము మీద దృష్టిపెడదాము.

మునుపటి పాఠములలో ఒకదానిలో మనము ప్రస్తావించినట్లు, అస్తిత్వ అను పదమును అనేకమంది తత్వవేత్తలు అనేక విధములుగా ఉపయోగించారు. అయితే ఈ పాఠములలో, నైతిక ప్రశ్నలలోని మానవ కోణములను సూచించుటకు ఈ పదమును మనము ఉపయోగిద్దాము. కాబట్టి, అస్తిత్వ దృష్టికోణము అను అంశము క్రింద, మన స్వభావము, మన గుణము, మరియు మనము ఉండవలసిన విధానము మీద దృష్టిపెడదాము.

విశేషముగా ఈ పాఠములో, ఒక వ్యక్తి *మంచిగా* ఉండుట అంటే ఏమిటో మనము చూద్దాము. అత్యంత ఘోరమైన పాపులు కూడా కొన్నిసార్లు మంచి పనులను *చేస్తారు* అని మనకు తెలుసు. అయితే ఒక వ్యక్తి మంచిగా *ఉండుట* వేరొక విషయమైయున్నది. మంచిగా ఉండుట మన గుర్తింపులు, సమర్పణలు, మరియు ఉద్దేశ్యములకు సంబంధించినదైయున్నది — దీనిని బైబిలు ఒక వ్యక్తి యొక్క హృదయము అని వర్ణిస్తుంది.

"మంచిగా ఉండుట"ను గూర్చిన ఈ పాఠములో, ఉనికి మరియు మంచితనము మధ్య ఉన్న అనుబంధమును బైబిలు చరిత్రలోని మూడు మౌలిక స్థాయిల దృష్ట్యా విశదీకరిద్దాము. మొదటిగా, స్వయంగా దేవుని మంచితనమును, మరియు దేవుడు వారిని సృజించినప్పుడు మానవులు వాస్తవానికి మంచిగా సృజించబడ్డారు అను సత్యమును చూస్తూ మనము సృష్టి కాలమును చర్చిద్దాము. రెండవదిగా, మనము పతనమైన కాలమును చూస్తూ, పాపము మానవాళి యొక్క మంచితనమును నాశనం చేసిన విధానమును విశదీకరిద్దాము. మరియు మూడవదిగా, మనము విమోచన కాలమును గూర్చి మాట్లాడదాము, సృష్టితో, అనగా మంచి సృష్టికర్త మంచి లోకమును చేసి, దానిని మంచి మానవులతో నింపుటకు ఇష్టపడిన కాలముతో ఆరంభిద్దాము.

## సృష్టి

సృష్టి సమయమునందు మంచితనమును గూర్చిన మన సంభాషణ రెండు భాగములుగా విభాగించబడుతుంది. మొదటిగా, మనము దేవుడు మరియు ఆయన మంచితనమును గూర్చి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మాట్లాడుతూ, సమస్త నిజమైన నైతిక మంచితనము స్వయంగా దేవునిలో నాటబడియున్నది అని వివరిద్దాము. మరియు రెండవదిగా, తన మంచితనమును ప్రతిబింబించుటకు దేవుడు మానవాళిని ఎలా సృజించాడో మనము వివరిద్దాము. కాబట్టి ఈ సమయమందు, దేవుని యొక్క వ్యక్తిగత మంచితనమును చూద్దాము.

## దేవుడు

మంచితనము దేవునిలో నాటబడియున్నది అను ఆలోచనను మనము విశదీకరించుచుండగా, దేవుని ఉనికి మీద దృష్టిపెడుతూ, ప్రత్యేకముగా ఆయన స్వభావమును చూస్తూ ఆరంభిద్దాము. మరియు రెండవదిగా, ఆయన స్వభావములోని ఒక విశేషమైన అంశము, అనగా నైతిక మంచితనము మీద దృష్టిపెడదాము. దేవుని ఉనికిని గూర్చిన క్లుప్త సంభాషణతో మనము ఆరంభిద్దాము.

### ఉనికి

దేవుని ఉనికిని గూర్చి లేఖనములు లెక్కలేనన్ని విషయములను చెబుతాయి, కాని మన ఉద్దేశ్యముల కొరకు ఆయన ముఖ్యమైన గుణములు మరియు ఆయన వ్యక్తిత్వము మధ్య ఉన్న అనుబంధము మీద దృష్టిపెడదాము. సులువుగా చెబితే, దేవుని గుణములను ఆయన వ్యక్తిత్వము నుండి వేరుచేయలేము; అవి ఆయన ఎవరో నిర్వచిస్తాయి.

ఈ కారణము చేత లేఖనముల రచయితలు దేవుని ఆయన గుణముల ఆధారముగా వర్ణిస్తారు మరియు ఆయనకు పేర్లు కూడా పెడతారు. ఉదాహరణకు, 2 కొరింథీ. 1:3లో ఆయన "కనికరము చూపు తండ్రి" మరియు "సమస్తమైన ఆదరణను అనుగ్రహించు దేవుడు" అని పిలువబడ్డాడు. యెహో. 10:5లో ఆయన "సర్వశక్తిగల దేవుడు," మలాకీ 2:17లో "న్యాయకర్తయగు దేవుడు," మరియు హెబ్రీ 13:20లో "సమాధానకర్తయగు దేవుడు." సామెతలు 9:10లో ఆయన "పరిశుద్ధుడు" మరియు కీర్తనలు 24:7-10లో ఆయన "మహిమగల రాజు."

ఇలా అనేక విషయములను చెప్పవచ్చు, కాని అత్యంత ప్రాముఖ్యమైన బిందువు ఏమనగా: దేవుని గుణములను ఈ విధముగా గుర్తించుట ద్వారా, లేఖన రచయితలు దేవుడు ఒక వ్యక్తిత్వమైయున్నాడు అని మనకు బోధించుచున్నారు; వారు ఆయన ప్రాధమిక స్వభావమును వర్ణించుచున్నారు. ఉదాహరణకు, కీర్తనలు 24లో దావీదు యెహోవాను "మహిమగల రాజు" అని పిలచినప్పుడు, దేవుడు కొంత మహిమను కలిగియున్నాడు లేక దేవుడు కొన్నిసార్లు మహిమకరముగా ఉంటాడు అని మాత్రమే అతడు చెప్పలేదు. బదులుగా, దేవుని గుణములో ఆయన మహిమ ఒక కీలకమైన భాగమైయున్నదని, మరియు అది ఆయన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వ్యక్తిత్వము నుండి మరియు ఆయన ఉనికి యొక్క కేంద్రత నుండి వేరుచేయబడలేనిది అని అతని ఉద్దేశమైయున్నది.

మనము దేవుని ఉనికిని పరిగణించుచుండగా, దేవుని ప్రాముఖ్యమైన గుణములన్నీ మారనివి, అనగా మార్పుచెందనివి అని జ్ఞాపకముంచుకొనుట చాలా ప్రాముఖ్యమైయున్నది. ఉదాహరణకు, దేవుడు ఒక రోజు పరిశుద్ధునిగా, మరొక రోజు అపరిశుద్ధునిగా ఉండలేడు. ఆయన కొన్నిసార్లు సర్వ-శక్తి మరియు సర్వ-జ్ఞానమును కలిగి, మరికొన్నిసార్లు తన శక్తిని మరియు జ్ఞానమును పరిమితము చేయలేడు.

కీర్తనలు 102:25-27, మలాకీ 3:6, మరియు యాకోబు 1:17 వంటి అనేక చోట్ల లేఖనము దీనిని బోధిస్తుంది. అయితే సమయమును దృష్టిలో ఉంచుకొని, వీటిలో ఒకదానిని మాత్రమే చూద్దాము. యాకోబు 1:17లో యాకోబు మాటలను వినండి:

> జ్యోతిర్మయుడగు తండ్రి ... ఆయనయందు ఏ చంచలత్వమైనను గమనాగమనముల వలన కలుగు ఏ ఛాయయైనను లేదు (యాకోబు 1:17).

సృష్టిలో అనేక మార్పు చేర్పులు జరుగుచున్నప్పటికీ, దేవుడు మాత్రం మారడు అను నిశ్చయతను మనము కలిగియుండవచ్చు. నేడు, దేవుడు లోకమును సృజించుటకు ముందు కలిగియుండిన అవే ప్రాముఖ్యమైన గుణములను కలిగియున్నాడు మరియు ఆయన అదే వ్యక్తిత్వమైయున్నాడు. ఆయన నిత్యము వరకు అదే వ్యక్తిత్వమైయుంటాడు.

దేవుని ఉనికిని గూర్చి మాట్లాడాము కాబట్టి, దేవుడు తనయందు మరియు తనలో కలిగియున్న మంచితనమును చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## మంచితనము

నీతిశాస్త్ర నేపథ్యములో దేవుని మంచితనమును గూర్చి మనము మాట్లాడునప్పుడు, ఆయన నైతిక పవిత్రత మరియు పూర్ణత మన మనస్సులో ఉంటుంది. మునుపటి పాఠములలో మనము చూసినట్లు, స్వయంగా దేవుడు మాత్రమే నైతికతకు ఉన్నతమైన ప్రామాణికత అయ్యున్నాడు. ఆయన కాక మనము తీర్పుతీర్చబడుటకు మరొక బాహ్య మంచితన ప్రామాణికత లేదు. బదులుగా, ఆయన స్వభావమునకు అనుగుణంగా ఉండు ప్రతిది మంచిది, మరియు ఆయన స్వభావమునకు అనుగుణంగాలేని ప్రతిది చెడ్డది.

1 యోహాను 1:5-7 ఈ ఆలోచనను "వెలుగు" దృష్ట్యా వివరిస్తుంది. అక్కడ యోహాను ఈ మాటలను వ్రాశాడు:

> దేవుడు వెలుగై యున్నాడు; ఆయనయందు చీకటి ఎంతమాత్రమును లేదు. ఆయనతోకూడ సహవాసముగలవారమని చెప్పుకొని చీకటిలో నడిచినయెడల

> మనమబద్ధమాడుచు సత్యమును జరిగింపకుందుము. అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల, మనము అన్యోన్యసహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును (1 యోహాను 1:5-7).

ఈ వాక్యభాగములో, వెలుగు అనునది సత్యము మరియు నైతిక శుద్ధతకు రూపకమైయున్నది, కాని చీకటి పాపము మరియు అబద్ధములతో పోల్చబడినది. కాబట్టి, దేవునియందు చీకటి లేదు కాబట్టి, ఆయన ఉనికిలోని ప్రతి కోణములో దేవుడు పరిపూర్ణముగా పాపము లేనివాడైయున్నాడు. మరొక మాటలో, మంచితనము దేవుని ప్రాముఖ్యమైన గుణములలో ఒకటైయున్నది.

ఇప్పుడు, ఆయన ఉనికితో అనుబంధములో దేవుని మంచితనమును గూర్చి మనము ఆలోచన చేసినప్పుడు, దృష్టికోణముల దృష్ట్యా మరొకసారి ఆలోచన చేయుట సహాయకరముగా ఉంటుంది. ఈ పాఠ్యక్రమములో పలుసార్లు మనము దృష్టికోణముల యొక్క ప్రాముఖ్యతను గూర్చి మాట్లాడిన విషయమును మీరు జ్ఞాపకము చేసుకోవచ్చు. ఉదాహరణకు, మన మాదిరిలో మూడు దృష్టికోణములు ఉన్నాయి: నిర్ణాయక దృష్టికోణములు, పరిస్థితుల దృష్టికోణములు, మరియు అస్తిత్వ దృష్టికోణములు. మరియు ఈ దృష్టికోణములలో ప్రతిది నీతిశాస్త్రమంతటిని ఒక విభిన్నమైన దృష్టికోణములో నుండి చూపుతుంది.

సరే, దేవుని గుణముల విషయములో కూడా ఇలాంటిదే వాస్తవమైయున్నది. అయితే దేవునిలో అనేక గుణములు ఉన్నాయి కాబట్టి, వాటిని గూర్చి ఒక త్రికోణము దృష్ట్యాగాక ఒక విలువైన రత్నము దృష్ట్యా ఆలోచించుట సహాయకరముగా ఉంటుంది.

సులువుగా చెబితే, దేవుని గుణములలో ప్రతిది ఆయన సంపూర్ణ ఉనికిపై ఒక దృష్టికోణమైయున్నది. దేవుని గుణములలో ప్రతిది మరొకదాని మీద ఆధారపడియుంటుంది మరియు మరొకదానిని బలపరుస్తుంది.

ఉదాహరణకు, దేవుని గుణములలో కేవలం మూడింటిని మాత్రమే పరిగణించండి: అధికారము, న్యాయము మరియు మంచితనము. దేవుని అధికారము మంచిది మరియు న్యాయమైనది. అనగా, దేవుడు ఈ అధికారమును కలిగియుండుట మంచిది మరియు న్యాయమైనది, మరియు ఆయన తన అధికారమును మంచి మరియు న్యాయమైన మార్గములలో చూపుతాడు. అదే విధముగా, ఆయన న్యాయము అధికారికమైనది మరియు మంచిది. దేవుడు తీర్పులను ఇచ్చునప్పుడు, అవి ఎల్లప్పుడూ అధికారికమైనవి మరియు మంచివైయున్నవి. ఇదే విధముగా, ఆయన మంచితనము అధికారికమైనది మరియు న్యాయమైనది. ఆయన మంచితనము న్యాయమును జరిగించి న్యాయవంతులను దీవిస్తుంది, మరియు సమస్త మంచితనము తీర్పుతీర్చబడు అధికారిక ప్రామాణికతను అది స్థిరపరుస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సాంప్రదాయికముగా, దేవుని సరళత అను శీర్షిక క్రింద దేవుని గుణముల యొక్క పరస్పర అనుబంధమును గూర్చి వేదాంతవేత్తలు మాట్లాడారు. ఈ పదము ద్వారా, దేవుడు అనేక సంబంధములేని భాగముల యొక్క మిశ్రమము అయ్యున్నాడని వేదాంతవేత్తలు ఉద్దేశించుట లేదుగాని, ఆయన నిశ్చయమైన నిజాయితీగల ఐక్య ఉనికి అయ్యున్నాడు అని వారు అభిప్రాయబడుతున్నారు. లేక మన విలువైన రత్నము యొక్క ఉదాహరణను ఉపయోగించినట్లయితే, ఆయన అనేక రత్నములు కలిగియున్న ఒక బంగారు గొలుసు కాదుగాని, అనేక కోణములు గల ఒకే విలువైన రత్నమైయున్నాడు.

ఈ వాస్తవమును అర్థము చేసుకొనుట చాలా ప్రాముఖ్యమైయున్నది ఎందుకంటే, దేవుని ఉనికిలోని ఏది కూడా ఆయన మంచితనమునకు విరుద్ధముగా ఉండలేదు లేక మనము అనుసరించుటకు ఒక వ్యతిరేక ప్రామాణికతను అందించలేదు అని దీని అర్థమైయున్నది. ఉదాహరణకు, ఆయన మంచితనము యొక్క అంతర్భావములకు వ్యత్యాసముగా దేవుని న్యాయమును మనము ఏనాడు కోరలేము. దేవుని స్వభావములో, ఏదైనా ఒక విషయము న్యాయమైనది అంటే, అది నిశ్చయముగా మంచిది కూడా అయ్యుంటుంది. మరియు అది మంచిది అయ్యుంటే, అది నిశ్చయముగా న్యాయమైనది అయ్యుంటుంది. ఆయన గుణములు ఎల్లప్పుడూ ఒకే స్థిరమైన, ఐక్య వ్యక్తిని వర్ణిస్తాయి కాబట్టి అవి ఎల్లప్పుడూ సమ్మతిస్తాయి.

నిజమైన నైతిక మంచితనము అంతా దేవుని ఉనికిలో నాటబడియున్నది కాబట్టి, దేవుడు మానవాళిని మంచిగా ఉండుట కొరకు సృజించాడు అను వాస్తవమును పరిగణించుటకు మనము సిద్ధముగా ఉన్నాము. అనగా, ఆయన వ్యక్తిగత మంచితనమును ప్రతిబింబించుటకు ఆయన మనలను సృజించాడు.

## మానవత్వము

ఆదికాండము 1లోని సృష్టి వృత్తాంతము అనేకమంది క్రైస్తవులకు సుపరిచితమైనదే. దేవుడు భూమ్యాకాశములను సృజించి, వాటికి రూపమునిచ్చాడు అని మనకు తెలుసు. మరియు అవి ఖాళీగా ఉండకుండా దేవుడు వాటిని నివాసులతో నింపాడు అని మనకు తెలుసు. మరియు అవును, సృష్టి వారములోని ఉన్నతమైన పని ఆరవ దినమున మానవాళి యొక్క సృష్టి అయ్యున్నది. ఆది. 1:27-28లో మోషే నమోదు చేసిన ఈ మాటలను వినండి:

> దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; … దేవుడు వారిని ఆశీర్వదించెను; ఎట్లనగా మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను (ఆది. 1:27-28).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మానవాళి యొక్క మంచితనమును గూర్చిన మన సంభాషణ మనము ఇంతకు ముందు చదివిన వచనములలో ప్రస్తావించబడిన మానవాళి యొక్క సృష్టిని గూర్చిన మూడు వివరముల మీద దృష్టిపెడుతుంది. మొదటిగా, మానవాళి దేవుని స్వరూపములుగా ఉండుటకు, అనగా ఆయన మంచితనమును వ్యక్తపరచు దేవుని యొక్క దృశ్య ప్రతినిధులుగా సృజించబడెను అను వాస్తవమును పరిగణిద్దాము. రెండవదిగా, మానవాళి మీద దేవుని ఆశీర్వాదములను గూర్చి మాట్లాడదాము. మరియు మూడవదిగా, మానవ జాతికి దేవుడు పురమాయించిన సాంస్కృతిక ఆజ్ఞను మనము ప్రస్తావిద్దాము. సృష్టియందు మానవాళి కలిగియుండిన దేవుని స్వరూపముతో అరంభిద్దాము.

## స్వరూపము

ఆది. 1:27లో మనము చూసినట్లు, మోషే ఇలా వ్రాశాడు:

> దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను (ఆది. 1:27).

ఇప్పుడు, వేదాంతవేత్తలు మానవాళిని గూర్చి దేవుని స్వరూపముగా మాట్లాడినప్పుడు, వారు చాలాసార్లు తర్కము, ఆత్మీయత, నైతిక స్వభావము, మార్పులేనితనము, మరియు మన సొంత నీతిని గూర్చి మాట్లాడతారు. మరియు మానవులు కొంతవరకు దేవుడు కలిగియున్న ఈ గుణములను పంచుకుంటారు అను మాట వాస్తవమే.

అయితే ప్రాచీన లోకము స్వరూపములను ఏవిధంగా చూసింది అను విషయమును చూచుట దేవుని స్వరూపమును అర్థము చేసుకొనుటకు ఉత్తమైన మార్గములలో ఒకటైయున్నది. ఆదికాండము వ్రాయబడిన కాలములో, రాజులు తమ రాజ్యములలో తమ ప్రతిమలను మరియు ఇతర స్వరూపములను నిలువబెట్టుట సామాన్యమైన పని అయ్యుండేది. ఆ ప్రతిమలు రాజు యొక్క ప్రతిరూపములు అయ్యున్నాయి కాబట్టి, వాటికి మర్యాదను ఇవ్వవలసియుండేది. అతనిని ప్రేమించి, గౌరవించి, అతనికి విధేయత చూపుటను అవి ప్రజలకు జ్ఞాపకము చేసేవి.

ఇదే విధముగా, సర్వసృష్టికి గొప్ప రాజైన దేవుడు, తన సజీవమైన స్వరూపములుగా ఉండుటకు మానవులను నియమించాడు. కాబట్టి, మనము ఒక మానవుని చూసినప్పుడు, మనకు దేవుని జ్ఞాపకము చేయు ఒక స్వరూపము మనకు జ్ఞాపకము చేయబడుతుంది. మరియు మనము తప్పుగా మానవులను అగౌరవపరచినప్పుడు, దేవుని స్వరూపమును ధరించుకొనిన వారిని మనము అగౌరవపరుస్తాము. ఉదాహరణకు, దేవుడు ఈ హెచ్చరికను ఇచ్చిన ఆది. 9:6ను పరిగణించండి:

> నరుని రక్తము చిందించు వాని రక్తము నరుని వలననే చిందింపబడును, ఏలయనగా దేవుడు తన స్వరూపమందు నరుని చేసెను (ఆది. 9:6).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నరహంతకులకు మరణశిక్ష విధించబడుటకు కారణం, వారు మానవ జీవమును తీసినందుకు మాత్రమేకాదుగాని, వారు దేవుని స్వరూపముపై దాడిచేయుట కూడా అయ్యున్నది; వారు గొప్ప రాజు యొక్క గౌరవము మీద దాడికి దిగారు.

అంతేగాక, ప్రాచీన లోకము దేవుని స్వరూపములను దైవిక కుమారత్వముతో అనుబంధపరచేది. విశేషముగా, ప్రాచీన రాజులు దేవతల స్వరూపములుగాను, దేవుళ్ల కుమారులుగాను పరిగణించబడేవారు. కాబట్టి, ఆదికాండములో, దేవుడు స్త్రీ పురుషులను తన స్వరూపమందు సృజించినప్పుడు, మానవ జాతి ఆయన రాజరిక కుమారులుగా ఉంటారు అని కూడా ఆయన ప్రకటించాడు.

వాస్తవానికి, దేవుని ప్రతినిధులు మరియు పిల్లలుగా మానవాళి యొక్క భూమిక మన మంచితనమును గూర్చి మనము వెలికితీయు ఇతర నిర్ధారణలకు ఆధారముగా ఉంటుంది. మనము ప్రతినిధులుగాను బిడ్డలుగాను ఉండాలని దేవుడు కోరాడు కాబట్టి, ఆయన సొంత పరిపూర్ణతలను ప్రతిబింబించు గుణములతో ఆయన మనలను సృజించాడు. అవును, మానవాళి ఖచ్చితముగా ప్రతి విధముగా అపరిమితమైన రీతిలో పూర్ణుడైన దేవుని వలె లేదు. అయితే మనము ఎలాంటి తప్పిదము లేకుండా మరియు ఎలాంటి పాపము లేకుండా, ఆయన స్వభావము యొక్క ప్రామాణికతకు అనుగుణంగా సృజించబడ్డాము. ఈ విధముగా, మన సొంత ఉనికిలో నాటబడియున్న మంచితనము అను మన సొంత గుణముతో దేవుడు మానవాళిని స్థిరపరచాడు.

## ఆశీర్వాదము

దేవుని స్వరూపముగా మానవాళి యొక్క సృష్టిని గూర్చిన ఈ దృక్కోణము మానవాళి మీద దేవుడు ఆశీర్వాదమును ప్రకటించాడు అను వాస్తవము ద్వారా నిర్ధారించబడుతుంది. ఆదికాండము 1:28లో ఉన్న ఒక మాట మానవాళి సృజించబడినప్పుడు జరిగిన ఒక ప్రాముఖ్యమైన సన్నివేశమును నమోదు చేస్తుంది. అక్కడ మనం ఇలా చదువుతాము:

> దేవుడు వారిని ఆశీర్వదించెను (ఆది. 1:28).

ఈ పాఠ్యక్రమము అంతటిలో మనము క్రైస్తవ నీతిశాస్త్రమును ఈ విధముగా నిర్వచించాము అని జ్ఞాపకము చేసుకోండి:

> మానవ వ్యక్తిత్వములు, క్రియలు మరియు క్రియలలో ఏవి దేవుని ఆశీర్వాదములను పొందుతాయి మరియు ఏవి పొందవు అని నిర్ధారించు మాధ్యమముగా పరిగణించబడు వేదాంతశాస్త్రము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ నిర్వచనము ద్వారా, మనము "మంచితనము"ను దేవుని స్వభావము దృష్ట్యా మాత్రమే నిర్వచించలేదుగాని, ఆయన ఆశీర్వదించు మరియు ఆమోదించు విషయముల దృష్ట్యా కూడా నిర్వచించాము. దేవుడు దీవించు మరియు ఆమోదించు ప్రతిది మంచిది, మరియు దేవుడు శపించు మరియు ఖండించు ప్రతిది దుష్టమైయున్నది.

కాబట్టి, సృష్టి వృత్తాంతములో దేవుడు మానవాళిని దీవించినప్పుడు, మానవాళి నైతికముగా మంచిదైయున్నది అని అతడు సూచించాడు. మరియు విశేషముగా, ఆయన ఆశీర్వాదమును పొందుకొనుటకు మానవాళి ఏదో చేసినట్లు ఆదికాండము ఎలాంటి సూచనను ఇవ్వదు. భిన్నముగా, వారు అప్పుడే సృజించబడినారు, కాబట్టి దేవుని ఆశీర్వాదము వారి ప్రవర్తన యొక్క ఉద్ఘాటన కాదుగాని, స్వయంగా వారి ఉనికి యొక్క ఉద్ఘాటన అయ్యున్నది. వారిలో మంచితనమను అంతరంగ గుణము ఉన్నది కాబట్టి ఆయన వారిని దీవించాడు.

దేవుని స్వరూపముగా మానవాళిని మనము చూశాము కాబట్టి మరియు మానవాళి మీద దేవుని ఆశీర్వాదములను పరిగణించాము కాబట్టి, ఇప్పుడు మానవ జాతికి దేవుడు పురమాయించిన సాంస్కృతిక ఆజ్ఞను గూర్చి మనము క్లుప్తంగా మాట్లాడవలసియున్నది.

## సాంస్కృతిక ఆజ్ఞ

ఈ పాఠములో ఇంతకు ముందు మనము చూసినట్లు, ఆదికాండము 1:28 మానవాళికి దేవుడిచ్చిన సాంస్కృతిక ఆజ్ఞను నమోదు చేస్తుంది. అక్కడ మనము ఈ మాటలను చదువుతాము:

> దేవుడు వారిని ఆశీర్వదించెను; ఎట్లనగా "మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను (ఆది. 1:28).

దేవుని స్వరూపముగా మానవాళి యొక్క భూమికకు అనుగుణంగా, భూమి మీద ఆయన సామంత రాజులుగా ఉండి, దానిని తన మహిమకొరకు నింపి, లోపరచుకొని, పాలించుట కొరకు దేవుడు మానవాళిని నియమించాడు. ఈ పనిని ఇచ్చుట ద్వారా, మానవాళి ఈ పనిని చేయుటకు భౌతికముగా మాత్రమే సామర్థ్యము కలిగిలేదుగాని, నైతికముగా కూడా సామర్థ్యము కలిగియున్నది అని దేవుడు సూచించాడు.

మనము వాస్తవముగా సృజించబడినప్పుడు, దేవుడు నివసించు పరిశుద్ధమైన, నీతిగల రాజ్యమును కట్టుటకు మానవులు సామర్థ్యము కలిగియుండిరి. మరియు నాశనము కాకుండా మనము దేవుని వ్యక్తపరచబడిన సాన్నిధ్యములో పరిచర్య చేయగలిగేవారము. ఇలా చేయుటకు, దేవుడు మన ఉనికిలో మనలను నైతికముగా పవిత్రులనుగా సృజించాడు, మరియు మనము మంచితనము అను గుణమును కలిగియుంటిమి మరియు పాపపు భ్రష్టత్వము నుండి స్వతంత్రులముగా ఉంటిమి. ఫలితంగా, మనము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నైతికముగా మంచి మార్గములను ఎన్నుకోగలిగాము మరియు వాటికి అనుగుణంగా కార్యములు చేయగలిగాము.

కాబట్టి, దేవునిలో మరియు మానవులలో, మంచితనము మన సొంత ఉనికిలో నాటబడియున్నది అని మనము చూస్తాము. దేవుని ఉనికి మారనిది, కాబట్టి ఆయన మంచితనము కూడా మార్పుచెందనిది. అయితే విచారకరముగా, మానవాళి యొక్క ఉనికి చెడుగా మారిపోయింది. దేవుడు మనలను మంచితనము గలవారముగా సృజించాడు. అయితే మనము చూడబోవుచున్నట్లు, పాపము మన ఉనికిని భ్రష్టము చేసింది, కాబట్టి అది ఇక మంచితనమునకు మూలముగా ఉండలేదు.

సృష్టిలో వ్యక్తపరచబడిన విధముగా మనము మంచితనము మరియు ఉనికి మధ్య ఉన్న అనుబంధమును పరిగణించాము కాబట్టి, ఇప్పుడు పతనము జరిగిన కాలమును చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము. విశేషముగా, మానవాళి యొక్క ఉనికిని పాపము ఆటంకపరచి, మంచితనమును నాశనము చేసిన విధానమును మనము చూద్దాము.

## పతనము

ఆదికాండము 3లో నమోదు చేయబడిన, మానవాళి పాపములోనికి పతనమగుటను గూర్చిన బైబిలు కథనము మనందరికీ తెలుసు. దేవుడు ఆదాము హవ్వలను సృజించి, వారిని ఏదెను తోటలో పెట్టాడు. మరియు తోటలో ఆయన వారికి గొప్ప స్వాతంత్ర్యతను ఇచ్చినప్పటికీ, ఆయన వారికి ఒక నిషేధాజ్ఞను కూడా ఇచ్చాడు: మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలమును వారు తినకూడదు.

అయితే అవును, ఆ ఫలమును తినునట్లు సర్పము హవ్వను శోధించింది కాబట్టి ఆమె తినినది. ఆమె తినిన మీదట ఆ ఫలములో కొంత ఆదామునకు ఇచ్చింది, ఆదాము కూడా తిన్నాడు. మరియు పాపములోనికి పడిపోవుట వలన, దేవుడు ఆదాము హవ్వలను తీవ్ర పరిణామాలతో శపించాడు మరియు అవి వారికి మాత్రమేగాక, వారిలో నుండి వచ్చిన మానవ జాతి అంతటికి అనువర్తించబడినవి.

మానవాళి పాపములోనికి పతనమగుట వలన కలిగిన మూడు పరిణామాలను మనము ప్రస్తావిద్దాము. మొదటిగా, మన స్వభావము యొక్క భ్రష్టత్వమును గూర్చి మనము మాట్లాడదాము. రెండవదిగా, పతనము వలన మన చిత్తము పాపమునకు బానిస అయ్యింది కాబట్టి, నైతికముగా మంచి పనులను ఎంచుకొను మరియు చేయు సామర్థ్యమును మనము కోల్పోయాము. మరియు మూడవదిగా, నైతికమైన మంచితనమును పూర్తిగా గుర్తించకుండా మనలను అసమర్థులనుగా చేసిన పతనము మన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

జ్ఞానమును ప్రభావితము చేసిన విధానములను గూర్చి చర్చిద్దాము. మానవాళి పాపములోనికి పతనమైనప్పుడు కలిగిన మన స్వభావముల యొక్క భ్రష్టత్వమును గూర్చి మాట్లాడుతూ ఆరంభిద్దాము.

## స్వభావము

మానవుల యొక్క స్వభావమును గూర్చి మనము మాట్లాడునప్పుడు, మన ప్రధానమైన గుణము, అనగా మన ఉనికిలోని కేంద్ర అంశములు మన మనస్సులో ఉంటాయి.

మనము ఇంతకు ముందు చూసినట్లు, దేవుడు ఆదాము హవ్వలను సృజించినప్పుడు, వారు పాపము లేకుండా పరిపూర్ణులుగా ఉండేవారు. వారి గుణములు మరియు లక్షణములు అన్నీ మంచిగాను, దేవుని సంతోషపరచునవిగాను ఉండేవి. కాబట్టి, సృష్టి సమయమందు మానవ స్వభావము నైతికముగా మంచిదిగా ఉండేది అని మనము చెప్పవచ్చు. అయితే పతనము సమయమందు, దేవుడు ఆదాము హవ్వలు చేసిన పాపమును బట్టి వారిని శపించాడు. మరియు ఈ శాపములో భాగముగా, మానవ జాతి యొక్క ప్రాథమిక గుణము నైతికముగా మంచిదిగా గాక నైతికముగా చెడ్డదిగా ఉండునట్లు ఆయన వారి స్వభావమును మార్చివేశాడు.

రోమా. 5:12, 19లో ఆదామునకు కలిగిన శాపమును గూర్చి పౌలు ఈ మాటలను వ్రాశాడు:

> ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను. . . ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయతవలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో . . . (రోమా 5:12, 19).

ఆదాము చేసిన ఒక్క పాపము మానవాళి అంతా పాపములోనికి పడిపోవుటకు కారణమైయ్యింది. మరియు మానవాళి మీదికి వచ్చిన అనుసంధాన శాపము మనలో ప్రతి ఒక్కరి స్వభావమును భ్రష్టము చేసి, పాపము మరియు మరణమునకు దారితీసింది. రోమా. 8:5-8ని వినండి, అక్కడ పతనము యొక్క పరిణామాలను పౌలు ఈ విధంగా వర్ణించాడు:

> శరీరానుసారులు శరీరవిషయములమీద మనస్సునుంతురు; … ఏలయనగా శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధమైయున్నది; అది దేవుని ధర్మశాస్త్రమునకు లోబడదు, ఏమాత్రమును లోబడనేరదు. కాగా శరీరస్వభావము గలవారు దేవుని సంతోషపరచ నేరరు (రోమా. 8:5-8).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పతనమైన మానవాళి యొక్క స్వభావము భ్రష్టమైపోయింది కాబట్టి అది ఇక నైతికముగా మంచిదిగా ఉండలేదు. భిన్నముగా, మన పతనమైన స్వభావము దుష్టమైనది. మనము పాపమును ప్రేమిస్తాము. దేవుని ద్వేషిస్తాము. ఆయన ధర్మశాస్త్రమునకు విరోధముగా తిరుగుబాటు చేస్తాము. మనము దేవుని సంతోషపరచలేము. మనము ఆయన ఆమోదమును లేక ఆశీర్వాదమును పొందుకోలేము.

మన స్వభావము యొక్క భ్రష్టత్వమును గూర్చి మాట్లాడాము కాబట్టి, పతనమునకు పరిణామముగా మానవ చిత్తము పాపమునకు బానిసయైన విధానమును చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## చిత్తము

చిత్తమునకు నిర్వచనమును ఇస్తూ మనము ఆరంభించాలి. సాధారణంగా, వేదాంతవేత్తలు మన చిత్తమును గూర్చి మాట్లాడునప్పుడు, నిర్ణయములను తీసుకొనుటకు, ఎంచుకొనుటకు, ఆశించుటకు, నిరీక్షించుటకు, మరియు ఉద్దేశించుటకు మనము కలిగియున్న వ్యక్తిగత సామర్థ్యము వారి మనస్సులో ఉంటుంది. సులువుగా చెబితే, మన చిత్తము నిర్ణయములను మరియు ఎంపికలను చేసుకొనుటకు, మరియు మనము కలిగియుండాలని, చేయాలని, లేక అనుభవించాలని కోరు విషయములను పరిగణించుటకు మనము ఉపయోగించు సాధనమైయున్నది.

ఇప్పుడు, మన మిగిలిన గుణములు మరియు సామర్థ్యముల వలెనే, మన చిత్తము కూడా మన స్వభావమును ప్రతిబింబిస్తుంది. పతనమునకు ముందు, మానవ చిత్తము పరిపూర్ణమైనదిగా ఉండి, దేవుని మరియు ఆయన స్వభావమును ప్రతిబింబించుటకు సృజించబడి, నైతికముగా మంచిగా ఉండు మార్గములలో ఆలోచించుటకు మరియు ఎంచుకొనుటకు సామర్థ్యము కలిగియుండేది. అయితే పతనమైన తరువాత, దేవునికి అయిష్టమైన ఎంపికలను చేయు సామర్థ్యముతో కూడా మానవ చిత్తము చేయబడినది.

మనము ఇంతకు ముందే చూసినట్లు, పతనమందు ఆదాము హవ్వలు దేవునికి విధేయత చూపుటను ఎంచుకొనుటకు బదులుగా పాపమును ఎంచుకొనుటకు తమ చిత్తములను ఉపయోగించారు. కాబట్టి దేవుడు మానవ జాతిని శపించాడు. ఫలితంగా మన చిత్తములు భ్రష్టమైపోయాయి, మరియు దేవుని సంతోషపరచాలనే కోరికను కలిగియుండుటను అసాధ్యము చేశాయి.

మానవ చిత్తమునకు కలిగిన ఈ శాపమును వర్ణించుటకు రోమా. 6-8 అధ్యాయములలో పౌలు బానిసత్వము అను రూపకమును ఉపయోగించాడు. పాపము పతనమైన మానవులలో నివసించి, మనము ఎల్లప్పుడూ పాపమును ఆశించి, దానినే ఎన్నుకొనునట్లు మన చిత్తములను బానిసలనుగా చేసింది అని అతడు సూచించాడు. పౌలు ఈ మాటలను వ్రాసిన రోమా. 8:5-8ని మరొకసారి వినండి:

> శరీరానుసారులు శరీరవిషయములమీద మనస్సునుంతురు; ... ఏలయనగా శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధమైయున్నది; అది దేవుని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ధర్మశాస్త్రమునకు లోబడదు, ఏమాత్రమును లోబడనేరదు. కాగా శరీరస్వభావము గలవారు దేవుని సంతోషపరచ నేరరు (రోమా. 8:5-8).

పాపము పతనమైన మానవులను నియంత్రించి, దేవుని ధర్మశాస్త్రమునకు లోబడుటను లేక ఆయనకు నచ్చిన ఏ పనినైనా చేయుటను అసాధ్యము చేస్తుంది.

ఇప్పుడు, మనకు ఇక చిత్తములు లేవు లేక మనము ఇక నిజాయితీగల ఎంపికలను చేయలేము అని దీని అర్థము కాదు. భిన్నముగా, మన స్వభావమునకు అనుగుణంగా ఆలోచించుటను మరియు ఎంచుకొనుటను మనము కొనసాగించాము. అయితే మన స్వభావము భ్రష్టమైపోయింది కాబట్టి, దేవుని ఘనపరచు మరియు మహిమపరచు ఏ పనినైనా చేయుటకు మనము అసమర్థులమైయ్యాము. పాపము మనము ఆలోచించు, మాట్లాడు మరియు చెప్పు ప్రతిదానిని కలుషితము చేస్తుంది.

ఇప్పుడు, పతనమైన మానవ చిత్తమును గూర్చిన ఈ విశ్లేషణ మొదటి చూపుకు తీవ్రముగా అనిపించవచ్చు. ఎందుకంటే, పాపులైన మానవులు కూడా చూచుటకు మంచిగా కనిపించు పనులను చేస్తారు. సరే, ఒక భావనలో దీనిని తిరస్కరించుట మూర్ఖత్వము అవుతుంది. అయితే పతనమైన, విమోచనలేని ప్రజలు చేయు పనుల యొక్క నిజమైన స్వభావమును అర్థము చేసుకొనుటకు మనము ఎల్లప్పుడూ కొంత లోతుగా ఆలోచించునట్లు జాగ్రత్తపడాలి.

ఈ పాఠ్యక్రమములో ఇంతకు ముందు, ఈ సంక్లిష్టమైన విషయమును వివరించుటకు మనము *వెస్ట్మి నిస్టర్ కన్ఫెషన్ ఆఫ్ ఫెయిత్* 16వ అధ్యాయము, 7వ పేరాను చూసిన విషయము మీకు జ్ఞాపకముండే ఉంటుంది. అక్కడ వ్రాయబడిన మాటలను మరలా వినండి:

> పునరుజ్జీవనముపొందని మనుష్యులు చేయు క్రియలు ... దేవుడు ఆజ్ఞాపించిన విషయములు అయ్యుండవచ్చు, మరియు వారికి మరియు ఇతరులకు కూడా ప్రయోజనకరముగా ఉండవచ్చు; అయినను, విశ్వాసము ద్వారా శుద్ధి చేయబడని హృదయములో నుండి అవి వెలువడతాయి కాబట్టి; వాక్యము ప్రకారము సరియైన మార్గములలో చేయబడవు కాబట్టి; దేవుని మహిమపరచుట అనే సరియైన ఉద్దేశ్యముతో చేయబడవు కాబట్ట; అవి పాపభరితమైయున్నవి, మరియు దేవుని సంతోషపరచలేవు, లేక మనుష్యుడు దేవుని కృపను పొందునట్లు చేయలేవు.

పునరుజ్జీవనము పొందని మానవులు — అనగా క్రీస్తు ద్వారా ఇంకా విమోచన పొందనివారి — యొక్క నైతిక స్థితిని గూర్చిన బైబిలు బోధను ఈ మాటలు చక్కగా క్రోడీకరిస్తాయి. మరియు కన్ఫెషన్ చెబుతున్నట్లు, పునరుజ్జీవనము పొందని ప్రజలు కొంత వరకు దేవుని ఆజ్ఞలకు విధేయత చూపుతారు, మరియు కొన్ని మంచి పనులను చేస్తారు అను భావన ఉన్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మత్తయి 1:9-11లో ఈ మాటలు పలుకుతూ యేసు ఇదే నియమమును బోధించాడు:

> మీలో ఏ మనుష్యుడైనను తన కుమారుడు తన్ను రొట్టెను అడిగినయెడల వానికి రాతినిచ్చునా? చేపను అడిగినయెడల పామునిచ్చునా? మీరు చెడ్డ వారై యుండియు మీ పిల్లలకు మంచి యీవుల నియ్య నెరిగి యుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి అంతకంటె ఎంతో నిశ్చయముగా మంచి యీవుల నిచ్చును! (మత్తయి 7:9-11).

చాలామంది బయటకు మంచిగా కనిపించు కనీసం కొన్ని పనులనైనా చేస్తారు, ఉదాహరణకు తమ పిల్లలను ప్రేమించుట మరియు వారి కొరకు సమకూర్చుట వంటివి. కాబట్టి, కనీసం పైపై భావనలోనైనా దేవుడు దీవించు ప్రవర్తనా రకములను అవిశ్వాసులు కూడా కనుపరుస్తారు.

ఏది ఏమైనా, ఈ కార్యములు పాపభరితముగా ఉండి దేవుని సంతోషపరచలేవు అని వెస్ట్మినిస్టర్ కన్ఫెషన్ సరిగానే చెబుతుంది. దీనికి కారణము ఏమిటంటే, ఇట్టి కార్యములు నీతి అవసరతలలోని *కొన్నింటిని* మాత్రమే నెరవేర్చుతాయి.

మన క్రియలు నిజముగా మంచిగా ఉండుటకు అవి ఐదు పరీక్షలలో ఉత్తీర్ణతను పొందాలని చూపుతూ కన్ఫెషన్ లేఖన బోధను క్రోడీకరిస్తుంది. మొదటిగా, అవి దేవుడు ఆజ్ఞాపించిన పనులైయుండాలి. రెండవదిగా, అవి మనకు మరియు ఇతరులకు ఉపయోగకరముగా ఉండాలి. మూడవదిగా, విశ్వాసము ద్వారా శుద్ధి చేయబడిన హృదయములో నుండి అవి వెలువడాలి. నాల్గవదిగా, అవి సరియైన రీతిలో చేయబడినవైయుండాలి. మరియు ఐదవదిగా, అవి సరియైన ఉద్దేశ్యము కొరకు, అనగా దేవుని మహిమపరచుట కొరకు చేయబడాలి.

ఈ దృష్టికోణము ఈ పాఠ్యక్రమము అంతటిలో మనము తీసుకున్న పద్ధతికి అనుగుణంగా ఉన్నది. మొదటిగా, సత్క్రియలు దేవుడు ఆజ్ఞాపించునవైయున్నవి అను వాస్తవము, ఆయన వాక్యములో బయలుపరచబడిన విధముగా క్రియలన్నీ దేవుని స్వభావము యొక్క ప్రామాణికతకు అనుగుణంగా తీర్పుతీర్చబడు నిర్ణాయక దృష్టికోణమును పోలియున్నది.

రెండవదిగా, మంచి ఉపయోగము, సరియైన ఉద్దేశ్యము మరియు సరియైన పద్ధతి అను విషయములు పరిస్థితుల దృష్టికోణములోని వాస్తవములు, లక్ష్యములు, మరియు మాధ్యమాలను క్రోడీకరిస్తుంది.

మరియు మూడవదిగా, సత్క్రియలు విశ్వాసము ద్వారా శుద్ధిచేయబడిన హృదయములో నుండి వెలువడుట అను వాస్తవము, నిజమైన సత్క్రియలను దేవునియందు విశ్వాసము ద్వారా పునరుద్ధరించబడిన ప్రజలు మాత్రమే చేయగలరు అను అస్తిత్వ దృష్టికోణమునకు అనుగుణంగా ఉంటుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

విచారకరముగా పతనమైన మానవాళిగా మన అస్తిత్వములు భ్రష్టమైపోయాయి కాబట్టి విశ్వాసము ద్వారా శుద్ధిచేయబడిన హృదయములు స్వాభావికముగా మనలో లేవు. మన చిత్తము సరియైన ఉద్దేశ్యమును అనగా దేవుని మహిమను ఆశించదు లేక దాని కొరకు పాటుపడదు. మరియు మనము దేవుని ధర్మశాస్త్రమునకు సమర్పించుకొనుటకు నిరాకరిస్తాము. కాబట్టి, పునరుజ్జీవనము పొందని ప్రజలు పైపైకి మంచివిగా కనిపించు ఎంపికలను తీసుకోగలరుగాని, ఈ ఎంపికలు ఏనాడు నిజముగా మంచివిగా ఉండవు.

పతనము మన స్వభావమును భ్రష్టము చేసి, మన చిత్తమును పాపమునకు బానిసగా చేసిన విధానమును మనము చూశాము కాబట్టి, ఇప్పుడు పతనము దేవుని ప్రామాణికతను అర్థము చేసుకొను మన సామర్థ్యమును నాశనము చేసిన విధానము మీద దృష్టిపెడుతూ మన జ్ఞానమును గూర్చి మాట్లాడుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## జ్ఞానము

పతనము నైతిక జ్ఞానమును సంపాదించు మన సామర్థ్యతను పాడుచేసింది అని మాట్లాడుట కొంతమందికి వింతగా అనిపించవచ్చు. ఎందుకంటే, అవిశ్వాసులు బైబిలును తీసుకొని దానిలోని ఆజ్ఞలను అర్థము చేసుకోగలరు. మరియు దేవునిని గూర్చి అనేక విషయములు అవిశ్వాసులకు తెలుసు అని లేఖనము స్వయంగా ఉద్ఘాటిస్తుంది. కాని లేఖనములను మనము మరింత దగ్గరగా చూసినప్పుడు, పతనమైన మరియు విమోచన పొందని మానవాళి కొంత నిజమైన జ్ఞానమును కలిగియున్నప్పటికీ, పతనము దేవుని ఆజ్ఞలను గూర్చిన సరియైన జ్ఞానమును పొందకుండా మనలను ఆటంకపరుస్తుంది అని మనము చూస్తాము.

నైతిక జ్ఞానము మీద పతనము యొక్క ప్రభావమును గూర్చిన మన సంభాషణ మూడు భాగములుగా విభాగించబడుతుంది. మొదటిగా, పాపము ప్రత్యక్షతను పొందకుండా మానవాళిని ఆటంకపరచు విధానమును గూర్చి మాట్లాడదాము. రెండవదిగా, ప్రత్యక్షతను అర్థము చేసుకోకుండా పాపము మానవాళిని ఆటంకపరచు విధానమును ప్రస్తావిద్దాము. మరియు మూడవదిగా, మానవులు ప్రత్యక్షతకు విధేయత చూపుటను పాపము ప్రభావితము చేసిన విధానమును పరీక్షిద్దాము. పతనము ద్వారా మానవాళి ప్రత్యక్షతను పొందుకొనుట ఆటంకపరచబడిన విధానముతో ఆరంభిద్దాము.

### ప్రత్యక్షతను పొందుకొనుట

పతనము మానవులు ప్రత్యక్షతను పొందకుండా ఆటంకపరచిన ఒక ఉత్తమమైన మార్గము పరిశుద్ధాత్మ కార్యములైన వెలిగింపు మరియు అంతరంగ నడిపింపు అను వాటిని పరిమితము చేయుట అయ్యున్నది. ఇప్పుడు, పరిశుద్ధాత్మ పతనమైన మానవులకు పరిచర్య చేయుటకు ఏదోఒక విధముగా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అసమర్థముగా ఉండుట దీనికి కారణము కాదు. బదులుగా, ఈ దైవికమైన వరములను మానవాళికి ఇవ్వకుండా ఆపుజేసి దేవుడు వారిని శపించాడు.

వెలిగింపబడుట అనగా దేవుడనుగ్రహించు జ్ఞానము లేక గ్రహింపుతో కూడిన వరము, అది ప్రాథమికంగా ఎరిగి యుండునదైయున్నది, ముఖ్యముగా మత్తయి 16:17లో పేతురు పొందిన యేసే మెస్సీయ అను జ్ఞానము వంటిది.

అంతరంగ నడిపింపు అనగా దేవుడనుగ్రహించు జ్ఞానము లేక గ్రహింపుతో కూడిన వరము, అది ప్రాథమికంగా ఆవేశ సంబంధమైనది లేక అంతఃకరణ ప్రవృత్తిగలదైయున్నది. దీనిలో మనస్సాక్షి లేక అంతఃకరణము, మరియు మనము ఒక నిర్దిష్టమైన కార్యాచరణ విధానమును చేపట్టవలెనని దేవుడు కోరుతున్నాడనే అవగాహన ఇమిడియున్నవి.

ఒక భావనలో, దేవుడు పతనమైన మానవులందరికీ కొంత వరకు వెలిగింపును మరియు అంతరంగ నడిపింపును అనుగ్రహిస్తాడు. ఉదాహరణకు, అవిశ్వాసులు కూడా దేవుని ధర్మశాస్త్రమును గూర్చి స్వభావసిద్ధమైన జ్ఞానమును కలిగియున్నారు. వారిలో అనేకమంది న్యాయమును కోరతారు మరియు దొంగిలించుట, హత్య చేయుట తప్పు అని గుర్తిస్తారు. అదే విధముగా, అవిశ్వాసులు కొన్ని రకముల పాపములను చేసినప్పుడు తమ మనస్సాక్షులు వారిని నిలువరిస్తాయి.

అయితే పరిశుద్ధాత్మ విశ్వాసులకు అనుగ్రహించునంత వెలిగింపు మరియు అంతరంగ నడిపింపును అవిశ్వాసులకు అనుగ్రహింపడు. దేవుని ఆజ్ఞలను ఉల్లంఘించినందుకు వారిని ఖండించుటకు మాత్రమే ఆయన వారిలో కార్యము చేస్తాడు. మరియు దీనికి కారణము చాలా సులువైనది: ఆయనను ప్రేమించువారిని ఆశీర్వదించి, ఆయనను ద్వేషించువారిని శపించు విధానములలోనే తనను తాను బయలుపరచుకొనుటకు దేవుడు నిర్ణయించుకున్నాడు.

యోహాను 17:26లో, యేసు తన తండ్రితో చేసిన ప్రార్థనలోని ఈ మాటలను పోల్చండి:

> నీవు నాయందు ఉంచిన ప్రేమ వారియందు ఉండునట్లును, నేను వారియందు ఉండునట్లును, వారికి నీ నామమును తెలియజేసితిని, ఇంకను తెలియ జేసెదనని చెప్పెను (యోహాను 17:26).

దేవుడు మరియు ఆయన ప్రజల మధ్య ప్రేమ మరియు ఐక్యతను కట్టుటకు యేసు తనను తాను విశ్వాసులకు బయలుపరచుకున్నాడు. భిన్నముగా, తన విరోధులకు ఆయన తనను గూర్చి కొంత జ్ఞానమును మాత్రమే అనుగ్రహిస్తాడు — వారిని తీర్పులోనికి తీసుకొనివచ్చునంత మాత్రమే.

పతనమైన మానవాళి ప్రత్యక్షతను పొందుకోకుండా ఆపుచేయుటతో పాటుగా, మానవాళి ప్రత్యక్షతను అర్థము చేసుకొనుటకు కూడా పతనము ఆటంకము కలిగించింది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## ప్రత్యక్షతను అర్థము చేసుకొనుట

మానవాళి పాపములోనికి పతనమగుట దేవుని ప్రత్యక్షతను అర్థము చేసుకొను మన సామర్థ్యతను బహుగా తగ్గించివేసింది. పతనమైన మానవులకు ఇప్పటికీ దేవుని ప్రత్యక్షతలోని అనేక విషయములను తెలుసుకొనుటకు అనుమతి ఉన్నప్పటికీ, దానిని అర్థము చేసుకొనుటకు కావలసిన అనేక నైపుణ్యతలు మనలో లోపిస్తాయి. దేవుని ప్రత్యక్షతలోని మౌలిక బోధలను అర్థము చేసుకొనుటకు అభిజ్ఞా సామర్థ్యతను మనము ఇప్పటికీ కలిగియున్నాము. కాని నైతిక అవగాహన కేవలం అభిజ్ఞా జ్ఞానము మీద మాత్రమే ఆధారపడదు; దానిలో ఒక వ్యక్తి సంపూర్ణముగా పాలివాడై ఉంటాడు.

మన నైతిక వివేచనలు కేవలం వాస్తవముల యొక్క సమీక్షలు మాత్రమే కాదు. బదులుగా, అనేక అభిజ్ఞాయేతర విషయములు కూడా మన నైతిక విశ్లేషణల మీద ప్రభావము చూపుతాయి, అవి మన భావోద్వేగాలు, మనసాక్షులు, సహజజ్ఞానములు, నమ్మకత్వములు, ఆశలు, భయములు, బలహీనతలు, వైఫల్యములు, దేవుని స్వాభావికముగా తిరస్కరించుట, మొదలగునవి.

మత్తయి 13:13-15లో, ఉపమానముల ఉపయోగమును యేసు వర్ణించినప్పుడు ఈ సమస్యను గూర్చి మాట్లాడాడు:

> ఈ ప్రజలు కన్నులార చూచి, చెవులారా విని, హృదయముతో గ్రహించి మనస్సు త్రిప్పుకొని నావలన స్వస్థత పొందకుండునట్లు వారి హృదయము క్రొవ్వినది, వారి చెవులు వినుటకు మందము లైనవి, వారు తమ కన్నులు మూసికొనియున్నారు గనుక మీరు వినుటమట్టుకు విందురుగాని గ్రహింపనే గ్రహింపరు, చూచుటమట్టుకు చూతురు గాని యెంత మాత్రమును తెలిసికొనరు అని యెషయా చెప్పిన ప్రవచనము వీరి విషయమై నెర వేరుచున్నది (మత్తయి 13:13-15).

పతనమైన మానవులకు దేవుని ప్రత్యక్షతను పొందుకొనుటకు ఇప్పటికీ కన్నులు మరియు చెవులు ఉన్నాయి. అయితే మన హృదయములు దేవునికి మరియు ఆయన సత్యమునకు విరోధముగా కఠినమైపోయాయి. మరియు మనము పొందిన ప్రత్యక్షతను సరిగా అర్థము చేసుకోకుండా ఇది మనలను చాలాసార్లు నివారిస్తుంది.

ఎఫెసీ. 4:17-18లో, ఈ సమస్యను గూర్చి పౌలు ఇలా మాట్లాడాడు:

> కాబట్టి అన్యజనులు నడుచుకొనునట్లు మీరికమీదట నడుచుకొనవలదని ప్రభువునందు సాక్ష్యమిచ్చుచున్నాను. తమ హృదయ కాఠిన్యమువలన తమలోనున్న అజ్ఞానముచేత … తమ మనస్సునకు కలిగిన వ్యర్థత అనుసరించి నడుచుకొనుచున్నారు (ఎఫెసీ. 4:18).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పతనమందు మానవ స్వభావము యొక్క భ్రష్టత్వము మన హృదయములు కఠినపరచబడుటకు కారణమైయ్యింది. మరియు ఈ కాఠిన్యత మనము దేవుని ప్రత్యక్షతను సరిగా అర్థము చేసుకోలేకుండా చేస్తుంది.

అనేక విధాలుగా, మన తర్కము మరియు జ్ఞానము పని చేయవలసిన రీతిలో పని చేస్తాయి. మరియు మనలను తన ప్రత్యక్షతను అర్థము చేసుకొనుటకు దేవుడు జవాబుదారులుగా ఉంచుటకు ఇది ఒక కారణమైయున్నది. అయితే మనము దేవుని వ్యతిరేకించి ఆయన సత్యమును ఎదురించునట్లు పతనము మనలను భ్రష్టము చేసింది. కాబట్టి, దేవుని యొద్ద నుండి కలుగు నిజమైన జ్ఞానమును అంగీకరించుటకు బదులుగా, మన పాపపు హృదయములు ఆవిష్కరించు అబద్ధములను నమ్మునట్లు మనలను మనము మోసగించుకుంటాము.

పతనమైన మానవులు ప్రత్యక్షతను తగిన రీతిలో పొందుకోలేరు మరియు ప్రత్యక్షతను గూర్చి తక్కువ అవగాహన కలిగియుంటారు అని చూశాము కాబట్టి, ఇప్పుడు పతనము వలన ప్రత్యక్షతకు మనము చూపవలసిన విధేయత కూడా భ్రష్టమైపోయింది అను విషయమును చూద్దాము.

## ప్రత్యక్షతకు విధేయత

ఇప్పుడు, విధేయత జ్ఞానములో ఒక భాగమైయున్నది అని ఆలోచించుట వింతగా ఉంటుంది. ఎందుకంటే, ప్రత్యక్షత మనకు జ్ఞానమును ఇస్తుంది అని మనము సాధారణంగా ఆలోచన చేస్తాము, మరియు విధేయత జ్ఞానము ద్వారా కలుగు వేరొక అడుగు అని మనము ఆలోచిస్తాము. ఒక భావనలో ఇది వాస్తవమైయున్నది. అయితే జ్ఞానము మరియు విధేయత ప్రాముఖ్యముగా ఒకటే అయ్యున్న మరొక భావన కూడా ఉన్నది. ఈ భావనలో, ఆయనకు విధేయత చూపు మన సామర్థ్యమును నాశనము చేసి పతనము దేవుని గూర్చిన జ్ఞానమునకు ఆటంకము కలిగిస్తుంది.

దేవునికి విధేయత చూపుటలో మన అసమర్థత ఆయన ప్రామాణికతను గూర్చి మనము కలిగియున్న జ్ఞానమును అడ్డుకొను విధానమును అర్థము చేసుకొనుటకు, జ్ఞానము మరియు విధేయత మధ్య ఉన్న అనుబంధములోని రెండు విషయముల మీద మాత్రమే మనము దృష్టిపెడదాము. మొదటిగా, లేఖనములో, విధేయత మరియు జ్ఞానము మధ్య పరస్పర అనుబంధము ఉన్నది. మరియు రెండవదిగా, బైబిలులో ఈ రెండు ఆలోచనలను ఒకదాని నుండి ఒకటి విడదీయ జాలనివి అని చెప్పగల కొన్ని మార్గములను మనము పరిగణిద్దాము. విధేయత దేవుని గూర్చి మరియు ఆయన ప్రామాణికతను గూర్చిన జ్ఞానములోనికి నడిపిస్తుంది అను ఆలోచనతో ఆరంభిద్దాము.

లేఖనములో, విధేయత మరియు జ్ఞానము మధ్య పరస్పర అనుబంధము ఉన్నది. ఒక వైపున, దేవుని గూర్చిన జ్ఞానము దేవుని పట్ల విధేయతను కలిగిస్తుంది. 2 పేతురు 1:3 వంటి వాక్యభాగములలో దీనిని మనము చూస్తాము, అక్కడ పేతురు ఈ మాటలను వ్రాశాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> తన మహిమనుబట్టియు, గుణాతిశయమునుబట్టియు, మనలను పిలిచినవాని గూర్చిన అనుభవజ్ఞానమూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసినవాటినన్నిటిని మనకు దయచేయుచున్న[ది] (2 పేతురు 1:3).

ఇక్కడ, మన జీవితములలో జీవమును మరియు మంచితనమును కలిగించుటకు జ్ఞానము ఇవ్వబడినది.

మరొకసారి, మనము ఆశించు పద్ధతినే ఇది అనుసరిస్తుంది: మొదటిగా మనము దేవుని ప్రత్యక్షతను పొందుకొని దానిని అర్థము చేసుకుంటాము, మరియు తరువాత దానిని మనము మన జీవితములకు విధేయతతో అనువర్తించుకుంటాము. అయితే దీనికి భిన్నముగా కూడా జరగవచ్చు. లేఖనములో, విధేయత జ్ఞానమునకు ఖచ్చితముగా అవసరమైన అర్హత అయ్యున్నది, మరియు దేవుని ప్రత్యక్షతను మన జీవితములలో విధేయతతో అనువర్తించుట ఆయనను గూర్చిన జ్ఞానములోనికి నడిపిస్తుంది. సామెతలు 1:7 మనకు బోధించుచున్నట్లు:

> యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట తెలివికి మూలము (సామెతలు 1:7).

సామెతలు 15:33లో ఇలా వ్రాయబడియున్నది:

> యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట జ్ఞానాభ్యాసమునకు సాధనము (సామెతలు 15:33).

ఈ వచనములలో మరియు లేఖనమంతటిలోని అనేక ఇతర వచనాలలో, జ్ఞానము విధేయతలో నుండి వెలువడుతుంది. అనగా, మనలను మనము దేవుని ప్రభుత్వమునకు సమర్పించుకొనినప్పుడు, మనము ఆయన ప్రత్యక్షతను అర్థము చేసుకొను స్థితిలో ఉంటాము.

అయితే మనము దేవుని మీద తిరుగుబాటు చేయునంతగా పతనము మన స్వభావమును మరియు మన చిత్తమును భ్రష్టము చేస్తుంది. వాస్తవానికి, మనము ఆయన వాక్యమునకు సమర్పించుటకు అసమర్థులమైయున్నాము.

మరియు జ్ఞానము విధేయతలో నుండి వెలువడుతుంది కాబట్టి, దేవునికి విధేయత చూపుటలో విఫలమగు ప్రజలు నిజమైన రీతిలో ఆయనను తెలుసుకొనుటకు కూడా అసమర్థులైయున్నారు. లేక మరొక మాటలో చెబితే, విధేయత జ్ఞానములోనికి నడిపించు విధముగానే, పాపము అజ్ఞానములోనికి నడిపిస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పతనము వలన కలుగు సమస్యలను చూశాము గనుక, విధేయత ప్రత్యక్షతను గూర్చిన జ్ఞానములోనికి నడిపిస్తుంది కాబట్టి, బైబిలులో ఈ రెండు ఆలోచనలు ఒకదానికొకటి విడదీయ జాలనివి అను ఆలోచనను పరిగణించుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

లేఖనములో, విధేయత మరియు జ్ఞానము అను అంశములు ప్రధానముగా పర్యాయపదములైయున్నవి. కొన్నిసార్లు అవి ఒకదానికి ఒకటి పొందికగలవిగా అమర్చబడతాయి కాబట్టి, ఒక అంశము మరొకదాని తరువాత వచ్చి దానిని వివరిస్తుంది. ఉదాహరణకు హోషేయ 6:6ను న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిలులో వినండి:

> నేను బలి కంటే స్వామిభక్తిలో ఎక్కువ ఆనందిస్తాను, దహనబలులకంటె
> దేవునిగూర్చిన జ్ఞానము నాకిష్టమైనది (హోషేయ 6:6).

ఈ వచనములో, బలికి బదులుగా స్వామిభక్తి మరియు దహనబలుల కంటే దేవుని గూర్చిన జ్ఞానము అను మాటలు ఒకదాని కొకటి పొందిక కలిగియున్నాయి, అనగా రెండవ మాట మొదటి మాటకు సవరణగా ఉన్నది. కాబట్టి, బలి దహనబలులకు పర్యాయపదముగా ఉన్నది, మరియు స్వామిభక్తి, అనగా విధేయతలో ఒక రకము, దేవునిగూర్చిన జ్ఞానమునకు పర్యాయపదముగా ఉన్నది.

ఇతర సమయాలలో, విధేయత లేక జ్ఞానములలో ఒకటి మరొకదాని యొక్క నిర్వచనముగా ఇవ్వబడుతుంది. ఉదాహరణకు, యిర్మీయా 22:16లో ప్రభువు ఈ మాటలను పలికాడు:

> అతడు దీనులకును దరిద్రులకును న్యాయము తీర్చుచు సుఖముగా బ్రదికెను,
> ఆలాగున చేయుటే నన్ను తెలిసికొనుట కాదా? (యిర్మీయా 22:16)

ఇక్కడ, దేవుని గూర్చిన జ్ఞానము దేవునికి ఇవ్వబడిన విధేయత దృష్ట్యా, ముఖ్యముగా న్యాయమును జరిగించు ఒక రూపముగా నిర్వచించబడింది.

మూడవదిగా, మరొకదానికి ఉదాహరణగా ఒకదానిని ఉపయోగించుట ద్వారా లేఖనము కొన్నిసార్లు విధేయత మరియు జ్ఞానము మధ్య ఉన్న పోలికను కనుపరుస్తుంది. హోషేయ 4:1ని పరిగణించండి, అక్కడ ప్రవక్త ఇశ్రాయేలును ఈ విధంగా నిందించుచున్నాడు:

> ఇశ్రాయేలువారలారా, యెహోవా మాట ఆలకించుడి. సత్యమును కనికరమును
> దేవుని గూర్చిన జ్ఞానమును దేశమందు లేకపోవుట చూచి యెహోవా దేశనివాసులతో
> వ్యాజ్యెమాడుచున్నాడు (హోషేయ 4:1).

ఇశ్రాయేలీయులు చేయుటలో విఫలమైన మూడు విషయములను హోషేయ వ్రాశాడు మరియు అది దేవుని ఉగ్రతకు దారితీసింది: దేశములో సత్యమును, కనికరమును, దేవుని గూర్చిన జ్ఞానమును లేదు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నైతిక ఉదాహరణల ఈ పట్టికలో దేవుని జ్ఞానమును చేర్చుట ద్వారా, జ్ఞానము విధేయతలో భాగమైయున్నదని, మరియు దేవుని తెలుసుకొనుటకు మనము నైతిక బాధ్యతను కలిగియున్నామని హోషేయ సూచించాడు.

ఇప్పుడు, విధేయత మరియు జ్ఞానమునకు అర్థము ఎల్లప్పుడూ ఒకే విధముగా ఉండదు. ఏది ఏమైనా, మనము దేవునికి విధేయత చూపని యెడల, మనము ఆయనను తెలుసుకోలేము అను ఒక చాలా ప్రాముఖ్యమైన భావనలో లేఖనము ఈ ఆలోచనలను దగ్గరగా ముడిపెడుతుంది.

పతనము మానవాళిని నాశనము చేసింది. ఆదాము హవ్వల మీద దేవుని శాపము వారిలో నుండి స్వాభావికముగా జన్మించిన ప్రతి మానవుని యొక్క స్వభావమును, చిత్తమును మరియు జ్ఞానమును భ్రష్టము చేసింది. మరియు దీనికి నైతిక పరిణామాలు చాలా తీవ్రముగా ఉన్నాయి — పతనమైన ఏ మానవుడు కూడా నైతికముగా మంచిగా ఆలోచించలేడు, మాట్లాడలేడు లేక దేనిని చేయలేడు. మన ఆలోచనలు, మాటలు మరియు కార్యములన్నీ ఎంతో కొంత వరకు పాపభరితమైనవి, ఎందుకంటే మనము పతనమైన, పాపపు ప్రజలమైయున్నాము. కాబట్టి, మనము నైతికమైన నిర్ణయాలను తీసుకున్నప్పుడెల్లా, దానిలో భాగమైయున్న ప్రతి వ్యక్తిని పతనము ప్రభావితము చేసిన మార్గములను మనము పరిగణించాలి.

సృష్టి మరియు పతనము కాలములలో మంచితనము మరియు ఉనికి అను విషయములను పరిగణించాము కాబట్టి, ఇప్పుడు విమోచన కాలమును, అనగా రక్షణ కొరకు తనను నమ్మువారిని దేవుడు పునరుద్ధరించి, మంచితనము కొరకు వారిని బలపరచు కాలమును విశదీకరించుటకు సిద్ధముగా ఉన్నాము.

## విమోచనము

విమోచన కాలము పతనము అయిన వెంటనే దేవుడు ఆదాము హవ్వలను వారి పాపముల నిమిత్తము శపిస్తూ కూడా వారికి కనికరమును చూపిన సమయమందు ఆరంభమైయ్యింది. మునుపటి పాఠములలో, దీనిని మనము *ప్రోటోఇవాన్గెలియోన్* లేక "మొదటి సువార్త" అని పిలచాము, ఆ సమయమందు పతనములో జరిగిన నష్టమును సరిచేయుటకు ఒక విమోచకుని పంపుతానని దేవుడు ప్రతిపాదించాడు.

అయితే విమోచన కాలము పతనములోని ప్రభావములను వెంటనే తొలగించివేయలేదు. బదులుగా, విమోచన ఒక నిదానమైన ప్రక్రియ అయ్యున్నది, మరియు యేసు మహిమలో తిరిగివచ్చునంత వరకు అది పూర్తికాదు. అప్పటి వరకు, పతనము విశ్వాసులతో సహా మానవులందరి మీద పరిణామాలను కలిగిస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అయినను, వ్యక్తులు విమోచించబడుచుండగా, అవిశ్వాసులు విశ్వాసులగుచుండగా, వారు పతనము యొక్క పరిణామాల నుండి ప్రాముఖ్యమైన మరియు అద్భుతమైన మార్గములలో విమోచింపబడతారు.

మన మునుపటి సంభాషణ వలెనే వ్యక్తిగత విశ్వాసుల యొక్క విమోచనను మనము పతనము తిరగవ్రాయబడిన విధానములలో చర్చిద్దాము. మొదటిగా, మన స్వభావము మీద దృష్టిపెట్టి, విమోచన మనలోని మంచితనమును ఎలా పునరుద్ధరిస్తుందో చూద్దాము. రెండవదిగా, మన మానవ చిత్తము మరియు పాపము నుండి స్వాతంత్ర్యమును గూర్చి మాట్లాడదాము. మరియు మూడవదిగా, మనము జ్ఞానము మీద, అనగా దేవుని ప్రత్యక్షతను సరియైన రీతిలో ఉపయోగించుటకు మన సామర్థ్యము యొక్క పునరుద్ధరణ మీద దృష్టిపెట్టి, మనము విమోచించబడినప్పుడు మన స్వభావము ఎలా పునరుద్ధరించబడినదో చూస్తూ ఆరంభిద్దాము.

## `స్వభావము

మన స్వభావము మన ప్రాధమిక గుణమైయుంటుంది అని అనగా మన ఉనికిలోని ముఖ్య భాగము అయ్యుంటుంది అని మీరు గుర్తుచేసుకోవచ్చు. మరియు మనము ఇంతకు ముందు చూసినట్లు, మన పతనమైన స్వభావము దుష్టమైనదిగా ఉన్నది. మనము దేవుని ద్వేషిస్తాము మరియు పాపమును ప్రేమిస్తాము, మరియు మనము నైతికమైన మంచితనమును కలిగియుండుటకు అసమర్థులము.

అయితే మనము క్రీస్తునందు విమోచించబడినప్పుడు, మన స్వభావము నూతనపరచబడుతుంది. పరిశుద్ధాత్మ మనలను పునరుజ్జీవపరచినప్పుడు, ఆయన మనకు మంచి స్వభావమును, అనగా దేవుని ప్రేమించి పాపమును ద్వేషించు స్వభావమును ఇస్తాడు. మరియు మనము నిజమైన మంచితనమునకు సమర్థులముగా ఉండునట్లు, ఆయన మన నైతిక సామర్థ్యమును పునరుద్ధరిస్తాడు. యెహెజ్కేలు 36:26ను వినండి, అక్కడ దేవుడు క్రీస్తునందు భవిష్యత్తులో కలుగు విమోచనను గూర్చి మాట్లాడాడు:

> నూతన హృదయము మీ కిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను,
> రాతిగుండె మీలోనుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను (యెహె. 36:26).

మరియు రోమా. 6:6-11లో ఈ విషయమును గూర్చి పౌలు ఈ విధంగా మాట్లాడాడు:

> ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన స్వభావము [క్రీస్తు]తోకూడ సిలువవేయబడెనని యెరుగుదుము. చనిపోయినవాడు పాపవిముక్తుడని తీర్పుపొందియున్నాడు ... అటువలె మీరును పాపము విషయమై మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తుయేసునందు సజీవులుగాను మిమ్మును మీరే యెంచుకొనుడి (రోమా. 6:6-11).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పతనమైన మానవులకు పాపభరితమైన హృదయములు మరియు ఆత్మలు ఉంటాయనునది పాత మరియు క్రొత్త నిబంధనల రెంటి యొక్క స్థిరమైన సాక్ష్యము అయ్యున్నది. అయితే దేవుడు మనలను విమోచించినప్పుడు, ఆయన మనలను పునఃసృష్టిస్తాడు, మరియు మనకు పాపభరితముగా గాక నీతిగా ఉండు క్రొత్త హృదయములను మరియు ఆత్మలను అనుగ్రహిస్తాడు. మరియు ఈ క్రొత్త స్వభావముల ద్వారా, మనము మొట్టమొదటిసారిగా దేవుని ప్రేమించి, ఆయన వాక్యమునకు సమర్పించుకొని ఆయన ఆశీర్వాదములను పొందుకోగలుగుతాము.

అవును, మన విమోచన ఇంకా పూర్తి కాలేదు కాబట్టి, మన క్రొత్త స్వభావములతో కూడా, మనము పాపము అను మరకను కలిగియుంటాము. ఇందు మూలముగానే మార్కు 10:18లో యేసు ఈ వ్యాఖ్యను చేశాడు:

> దేవుడొక్కడే గాని మరి ఎవడును సత్పురుషుడు కాడు (మార్కు 10:18).

విమోచించబడిన మానవాళిలో కొంత మంచితనము ఉంటుంది, కాని మనము దేవుని వలె పరిపూర్ణమైనవారము కాము. అయినను, మన నూతన స్వభావముల వలన దేవుడు మనలను అద్భుతమైన రీతులలో ఆశీర్వదించుట సాధ్యమవుతుంది.

మన విమోచించబడిన స్వభావమును గూర్చిన ఈ అవగాహనను మనస్సులో ఉంచుకొని, మనము విమోచనను అనుభవించుటను ఆరంభించినప్పుడు జరుగు మన చిత్తము యొక్క పునరుద్ధరణను మనము చూద్దాము.

## చిత్తము

మన చిత్తము నిర్ణయించుటకు, ఎంచుకొనుటకు, ఆశించుటకు, నిరీక్షించుటకు, మరియు ఉద్దేశించుటకు మనము కలిగియున్న వ్యక్తిగత సామర్థ్యము అయ్యున్నది. మనము ఇంతకు ముందు చూసినట్లు, పాపములోనికి పతనము వలన మన చిత్తములను పవిత్రమైన మరియు నీతిగల మార్గములలో ఉపయోగించుట అసాధ్యమైపోయింది. పౌలు ఈ భ్రష్టత్వమును బానిసత్వముగా వర్ణించి, మన పతనమైన, విమోచింపబడని చిత్తములు మనలో నివసించు పాపమునకు బానిసలుగా ఉన్నాయని బోధించాడు. ఈ పాప బానిసత్వము వలన, దేవుని సంతోషపరచు ఎంపికలను చేసుకొనుటకు మనకు సామర్థ్యము లేదు, మరియు ఆయనను సంతోషపరచాలనే ఆశ మనకు ఉండదు.

అయితే మనము క్రీస్తునందు విశ్వాసములోనికి వచ్చినప్పుడు, మన చిత్తము మీద పాపము కలిగియున్న పట్టు విరిగిపోతుంది కాబట్టి మనము పాపమును ఆశించుటకు మరియు ఎన్నుకొనుటకు బలవంతము చేయబడము. అంతేగాక, పరిశుద్ధాత్మ మనలో నివసిస్తూ, దేవుని ప్రేమించి ఆయనకు విధేయత



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

చూపునట్లు మన చిత్తములను బలపరుస్తాడు మరియు కదల్చుతాడు. విమోచనలోని ఈ కోణమును గూర్చి దేవుడు యెహె. 36:27లో మాట్లాడాడు, మరియు అక్కడ విమోచనతో పాటు కలుగు ఈ ఆశీర్వాదమును ఆయన ప్రతిపాదించాడు:

> నా ఆత్మను మీయందుంచి, నా కట్టడల ననుసరించువారినిగాను నా విధులను గైకొను వారినిగాను మిమ్మును చేసెదను (యెహె. 36:27).

ఫిలిప్పీ. 2:12-13లో పౌలు వ్రాసినట్లు:

> భయముతోను వణకుతోను మీ సొంతరక్షణను కొనసాగించుకొనుడి. ఎందుకనగా మీరు ఇచ్ఛయించుటకును కార్యసిద్ధి కలుగజేసికొనుటకును, తన దయాసంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే (ఫిలిప్పీ. 2:12-13).

ఇప్పుడు, మన చిత్తము యొక్క పునరుజ్జీవనము మనలోని పాపమను సమస్యను పూర్తిగా పరిష్కరించదు అని మనము గుర్తుంచుకోవాలి. మనము ఇప్పటికీ పాపమును కలిగియున్నాము, కాబట్టి దానితో తరచుగా పోరాడవలసియుంటుంది. కాని తేడా ఇదే: మనము ఇక పాపమునకు బానిసలముగా ఉండము, మరియు దానిననుసరించి నడుచుకొనుటకు బలవంతము చేయబడము. అయినను, పాపమును ఎదురించుట చాలా కష్టమైన పని అయ్యున్నది. ఈ సంఘర్షణను గూర్చి రోమా. 7:21-23లో పౌలు వర్ణించాడు, అక్కడ క్రైస్తవ జీవితమును గూర్చి అతడు ఈ మాటలను వ్రాశాడు:

> కాబట్టి మేలుచేయగోరు నాకు కీడుచేయుట కలుగుచున్నదను ఒక నియమము నాకు కనబడుచున్నది అంతరంగపురుషుని బట్టి దేవుని ధర్మశాస్త్రమునందు నేను ఆనందించుచున్నాను గాని వేరొక నియమము నా అవయవములలో ఉన్నట్టు నాకు కనబడుచున్నది. అది నా మనస్సు నందున్న ధర్మశాస్త్రముతో పోరాడుచు నా అవయవములలోనున్న పాపనియమమునకు నన్ను చెరపెట్టి లోబరచుకొనుచున్నది (రోమా. 7:21-23).

మానవ చిత్తమును గూర్చిన బైబిలు బోధను మనము ఈ విధంగా క్రోడీకరించవచ్చు: సృష్టియందు, మన చిత్తము పాపము చేయగలిగేది మరియు పాపమును ఎదురించగలిగేది కూడా, కాని మానవాళి పాపములోనికి పడిపోయిన తరువాత, పాపమును ఎదురించు సామర్థ్యమును మనము కోల్పోయాము. అదే సమయములో, పాపము ఒక యజమాని వలె మనలో నివసించుటకు వచ్చి, మన చిత్తములను బానిస చేసుకుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

విమోచనలో, మన చిత్తములు పునరుద్ధరించబడినవి, మరియు పాపపు ఏలుబడి కొట్టివేయబడింది కాబట్టి మరొకసారి మనము పాపమును ఎదురించగలుగుతున్నాము. మరియు పాపమునకు విరోధముగా మనలను బలపరచుటకు మరియు పురికొల్పుటకు పరిశుద్ధాత్మ మనలో నివసిస్తాడు.

దురదృష్టవశాత్తు, మన ప్రస్తుత విమోచన స్థితిలో కూడా, పాపము మనలో నివసిస్తూ, పాపపు ప్రభావము మరియు పరిశుద్ధాత్మ ప్రభావము మధ్య సంఘర్షించునట్లు చేస్తుంది. అయితే మన విమోచనను పూర్తి చేయుటకు యేసు తిరిగివచ్చినప్పుడు, మనలో నివసించు పాపము యొక్క ఉనికి నుండి స్వతంత్రులమై పరిశుద్ధాత్మ ద్వారా మాత్రమే ప్రభావితము చేయబడి ఇకనెన్నడు పాపమును ఎన్నుకోము.

ఇప్పటి వరకు మనము మన స్వభావమును మరియు చిత్తమును పరిగణించాము కాబట్టి, మనము విమోచింపబడినప్పుడు మన జ్ఞానము యొక్క పునరుద్ధరణను గూర్చి మాట్లాడుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## జ్ఞానము

మునుపటి వలె, జ్ఞానమును గూర్చిన మన సంభాషణ మూడు భాగములుగా విభాగించబడుతుంది: మొదటిగా, మనము ప్రత్యక్షతను పొందుకొనుటను గూర్చి మాట్లాడదాము; రెండవదిగా, ప్రత్యక్షతను గూర్చి మనము కలిగియున్న అవగాహన; మరియు మూడవదిగా, ప్రత్యక్షతకు మనము చూపు విధేయత. విమోచనలో మనము ప్రత్యక్షతను పొందుకొనుట పునరుద్ధరించబడు విధానమును చూస్తూ ఆరంభిద్దాము.

### ప్రత్యక్షతను పొందుకొనుట

మీకు జ్ఞాపకమున్నట్లయితే, పతనము ప్రధానముగా అభిజ్ఞాత్మకమైన జ్ఞానము లేక అవగాహన అను దేవుని వరమైన పరిశుద్ధాత్మ వెలిగింపును పొందకుండా మానవాళిని నివారిస్తుంది.

అలానే పతనము ప్రధానముగా భావనాత్మక లేక సహజజ్ఞాన జ్ఞానము లేక అవగాహన అను దేవుని వరమైన పరిశుద్ధాత్మ యొక్క అంతరంగ నడిపింపును పొందకుండా మానవాళిని నివారిస్తుంది అని కూడా మనము చూశాము.

అయితే విమోచనలో, ఈ పరిశుద్ధాత్మ పరిచర్యలను పొందుకొనుటకు మనకు ఎక్కువ అవకాశం ఉంటుంది. మనలను ఖండించుటకు కావలసినంత ప్రత్యక్షతను మాత్రమే మనకు ఇచ్చుటకు బదులుగా, ఆత్మ మనలను సువార్త యొక్క సత్యమును గూర్చి మరియు మన రక్షణలో భాగమైయున్న అనేక ఇతర సంగతులను గూర్చి మనలను ఒప్పిస్తుంది. ఆయన మన మనస్సాక్షులను దేవుని స్వభావము పట్ల సున్నితముగా చేసి, మనకు దైవిక జ్ఞానమును అనుగ్రహిస్తాడు. ఉదాహరణకు, 1 యోహాను 2:27లో యోహాను పలికిన మాటలను వినండి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> [పరిశుద్ధుని] అభిషేకము … అది అన్నిటినిగూర్చి మీకు బోధించుచున్న[ది] (1 యోహాను 2:27).

మరియు ఎఫెసీ. 1:17లో, పౌలు వెలిగింపు మరియు అంతరంగ నడిపింపును గూర్చి ఈ విధంగా మాట్లాడాడు:

> … మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క దేవుడైన మహిమ స్వరూపియగు తండ్రి, తన్ను తెలిసికొనుటయందు మీకు జ్ఞానమును ప్రత్యక్షతయునుగల మనస్సు అనుగ్రహించునట్లు, నేను నా ప్రార్థనలయందు మిమ్మునుగూర్చి విజ్ఞాపన చేయుచున్నాను (ఎఫెసీ 1:17).

ప్రత్యక్షతను పొందుకొను మన శక్తిని పునరుద్దరించుటతో పాటుగా, విమోచన ప్రత్యక్షతను గూర్చిన మన అవగాహనను కూడా మరొకసారి పరిశుద్ధాత్మ పరిచర్య ద్వారా పునరుద్ధరిస్తుంది.

## ప్రత్యక్షతను అర్థము చేసుకొనుట

మనము ఇంతకు ముందు చూసినట్లు, పతనము మనలను దేవునికి విరోధులనుగా చేసి, ఆయన సత్యమును ఎదురించునట్లు పురికొల్పింది కాబట్టి, దేవుని యొద్ద నుండి కలుగు నిజమైన జ్ఞానమును స్వీకరించుటకు బదులుగా, మనము అబద్ధములను నమ్మునట్లు మోసపోయాము. అయితే మనము రక్షింపబడినప్పుడు, పరిశుద్ధాత్మ మన హృదయములను మార్చుతాడు కాబట్టి మనము దేవుని ద్వేషించుటకు బదులుగా ఆయనను ప్రేమిస్తాము. మరియు దేవుడు బయలుపరచు సత్యములను మనము అర్థము చేసుకొనుటకు గాను ఆయన మన హృదయాలను నూతనపరుస్తాడు.

1 కొరింథీ. 2:12-16లో, ప్రత్యక్షతను గూర్చి మనము కలిగియున్న విమోచింపబడిన అవగాహనను పౌలు ఈ విధముగా వివరించాడు:

> దేవునివలన మనకు దయచేయబడినవాటిని తెలిసికొనుటకై మనము … దేవుని యొద్దనుండి వచ్చు ఆత్మను పొందియున్నాము … ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయములను అంగీకరింపడు, అవి అతనికి వెఱ్ఱితనముగా ఉన్నవి, అవి ఆత్మానుభవముచేతనే వివేచింపదగును గనుక అతడు వాటిని గ్రహింపజాలడు … మనమైతే క్రీస్తు మనస్సు కలిగినవారము (1 కొరింథీ. 2:12-16).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుని ఆత్మ మనలో నివసించకుండా, మనము దేవుని సత్యమును అర్థము చేసుకోలేము. దేవునిపై మనము చేయు తిరుగుబాటు మన తర్కమును కప్పివేస్తుంది, కాబట్టి దేవుని స్వభావము మరియు కార్యములను గూర్చి సమస్త విధములైన తప్పిదములను మనము నమ్ముతాము. కాని పరిశుద్ధాత్మ మన హృదయములను మరియు మన మనస్సులను కాచి, మనలను మోసగించు పాపము యొక్క సామర్థ్యతను నాశనము చేసి, మనము ప్రత్యక్షతను అర్థము చేసుకొనునట్లు మనలను బలపరుస్తాడు. కొలస్సీ. 1:9లో పౌలు సెలవిచ్చిన మాటలను వినండి:

> అందుచేత ఈ సంగతి వినిననాటనుండి మేమును మీ నిమిత్తము ప్రార్థన చేయుట మానక, మీరు సంపూర్ణ జ్ఞానమును ఆత్మ సంబంధమైన వివేకమునుగలవారును, ఆయన చిత్తమును పూర్ణముగా గ్రహించినవారునై, ప్రతి సత్కార్యములో సఫలులగుచు, దేవుని విషయమైన జ్ఞానమందు అభివృద్ధి పొందుచు ... బలపరచబడవలెననియు ... దేవుని బతిమాలు చున్నాము (కొలస్సీ. 1:9-12).

దేవుని ప్రత్యక్షతను గూర్చిన పరిపూర్ణమైన అవగాహన ఏ ఒక్క విశ్వాసికి లేదు అని పౌలుకు తెలుసు. కాబట్టి, కొలస్సీ పట్టణములో ఉన్న విశ్వాసులు మరింత అవగాహనను పొందుకోవాలని అతడు తరచుగా ప్రార్థించాడు. మరియు వారి వలెనే, మన సొంత అవగాహన కూడా పెరుగుటకుగాను మనకు కూడా పరిశుద్ధాత్మ యొక్క నిరంతర పరిచర్య అవసరమైయున్నది.

ఇప్పటి వరకు, ప్రత్యక్షతను పొందుటకు మనకు అవకాశము ఇచ్చుట ద్వారా మరియు ప్రత్యక్షతను గూర్చిన సరియైన అవగాహనను పొందుకొనుటలో మనకు సహాయము చేయుట ద్వారా విమోచన మన జ్ఞానమును పునరుద్ధరిస్తుంది అని మనము చూశాము. ఇప్పుడు ప్రత్యక్షత పట్ల విధేయతను పెంపొందించుట ద్వారా విమోచన మన జ్ఞానమును పునరుద్ధరించు విధానమును గూర్చి మాట్లాడుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## ప్రత్యక్షతకు విధేయత

ఈ పాఠములో ఇంతకు ముందు, విధేయత మరియు జ్ఞానము మధ్య ఉన్న అనుబంధమును మనము రెండు మార్గములలో వర్ణించాము. మొదటిగా, లేఖనములో విధేయత మరియు జ్ఞానము మధ్య పరస్పర అనుబంధము ఉన్నది. మరియు రెండవదిగా, బైబిలులో ఈ రెండు ఆలోచనలు ఒకదాని నుండి ఒకటి విడదీయలేనివి.

మరియు విమోచన ప్రత్యక్షత పట్ల విధేయత చూపుటను పెంపొందించు విధానమును గూర్చిన మన సంభాషణ అదే పద్ధతిని అనుసరిస్తుంది. మొదటిగా, విమోచన మరియు విధేయత మధ్య ఒక పరస్పర అనుబంధము ఉన్నదను వాస్తవమును గూర్చి మనము మాట్లాడదాము. మరియు రెండవదిగా, బైబిలులో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ రెండు ఆలోచనలను ఒకదాని నుండి ఒకటి విడదీయ జాలనివి అని చెప్పగల కొన్ని మార్గములను మనము పరిగణిద్దాము. విమోచన విధేయతలోనికి నడిపిస్తుంది అను వాస్తవమును చూస్తూ ఆరంభిద్దాము.

విమోచనలోని ముఖ్యమైన లక్షణములలో ఒకటి విశ్వాసుల యొక్క జీవితములలో అది కలిగించు విధేయత అయ్యున్నది అని లేఖనము స్పష్టము చేస్తుంది. పరిశుద్ధాత్మ యొక్క నడిపింపు మరియు నిలిచియుండు శక్తితో, విశ్వాసులు మిగిలిన లోకములో ఉన్నవారి కంటే వేరుగా వ్యవహరిస్తారు. పతనమైన మానవాళి దేవుని ద్వేషిస్తుంది మరియు ఆయనకు విధేయతను చూపలేదు. అయితే విమోచించబడిన మానవాళి దేవుని ప్రేమిస్తుంది మరియు ఆయనకు విధేయతను చూపుతుంది. అపొస్తలుడైన యోహాను 1 యోహాను 2:3-6 వంటి చోట్ల వలె ఈ ఆలోచనను గూర్చి తరచుగా వ్రాశాడు: అక్కడ అతడు వ్రాసిన మాటలను వినండి:

> మరియు మనమాయన ఆజ్ఞలను గైకొనినయెడల, దీనివలననే ఆయనను ఎరిగియున్నామని తెలిసి కొందుము. ఆయనను ఎరిగియున్నానని చెప్పుకొనుచు, ఆయన ఆజ్ఞలను గైకొననివాడు అబద్ధికుడు; వానిలో సత్యములేదు. ఆయన వాక్యము ఎవడు గైకొనునో వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణమాయెను; ఆయనయందు నిలిచియున్నవాడనని చెప్పుకొనువాడు ఆయన ఏలాగు నడుచుకొనెనో ఆలాగే తానును నడుచు కొన బద్ధుడైయున్నాడు. మనమాయనయందున్నామని దీనివలన తెలిసికొనుచున్నాము (1 యోహాను 2:3-6).

లేఖనములు ఈ ఆత్మ కార్యమును గూర్చి చాలాసార్లు ఆత్మ ఫలముల దృష్ట్యా మాట్లాడతాయి. ఉదాహరణకు, మారుమనస్సుకు అనుగుణంగా ఉండు ఫలములను ఫలించమని బాప్తిస్మమిచ్చు యోహాను తన శిష్యులను కోరాడు. మరియు గలతీ. 5లో, అవిశ్వాసుల జీవితములలో పాపము జరిగించు చెడు క్రియలను మరియు విశ్వాసుల జీవితములలో పరిశుద్ధాత్మ జరిగించు సత్క్రియలను పౌలు వ్యత్యాసపరిచాడు. మరియు గలతీ. 5:22-27లో పౌలు వ్రాసిన మాటలను వినండి:

> అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము (గలతీ 5:22-23).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆయన నిలిచియుండు మరియు విమోచించు సాన్నిధ్యము ద్వారా, పరిశుద్ధాత్మ మన జీవితములలో నీతి ఫలములను అనుగ్రహిస్తాడు. మనము అనేక నైతిక మరియు ఆత్మీయ గుణములను కనుపరచునట్లు అనేక విధాలుగా దేవునికి విధేయతను చూపునట్లు ఆయన మనలను నడిపిస్తాడు.

విమోచన విధేయతలోనికి నడిపిస్తుంది అను వాస్తవమును చూశాము కాబట్టి, ఇప్పుడు ఈ రెండు ఆలోచనలు ఒకదాని నుండి మరొకటి విడదీయజాలనివి అను వాస్తవమును చూద్దాము — విమోచించబడుట అంటే దేవునికి విధేయత చూపుట అయ్యున్నది.

విమోచన మరియు విధేయత ఒకే విషయములైయున్నవి అని లేఖనములోని అనేక వాక్యభాగములు సూచిస్తాయి. సాధారణంగా, విశ్వాసులు అనగా దేవునికి విధేయత చూపువారు అని నిర్వచించుట ద్వారా అవి ఇలా సూచిస్తాయి. కొన్నిసార్లు, క్రీస్తును స్వీకరించుట విధేయత కార్యము కాబట్టి ఇలా సూచించబడింది. దీనిలో క్రీస్తునందు విశ్వాసము మరియు మన పాపముల నుండి మారుమనస్సు వంటి విషయములు భాగమైయున్నాయి. ఉదాహరణకు, 1 పేతురు 1:22-23లో, అపొస్తలుడు ఈ ఉపదేశమును ఇచ్చాడు:

> మీరు క్షయబీజమునుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవునివాక్యమూలముగా అక్షయబీజమునుండి పుట్టింపబడినవారు గనుక నిష్కపటమైన సహోదరప్రేమ కలుగునట్లు, మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్రపరచుకొనిన వారైయుండి, యొకనినొకడు హృదయపూర్వకముగాను మిక్కటముగాను ప్రేమించుడి (1 పేతురు 1:22-23).

ఇక్కడ పేతురు మనము తిరిగిజన్మించినప్పుడు క్రీస్తులోనికి పొందిన మారుమనస్సును గూర్చి మాట్లాడుతున్నాడు. మరియు ఈ మారుమనస్సును సత్యమునకు విధేయత చూపుటగా అతడు గుర్తించాడు.

మరికొన్ని సార్లు, విమోచన విధేయతతో సరిపోల్చబడింది ఎందుకంటే విమోచించబడిన ప్రజలు అనేక భిన్నమైన విధానములలో దేవునికి విధేయత కలిగియుంటారు. మనము ఆయనను ప్రేమించుచున్నాము కాబట్టి ఆయన ఆజ్ఞలను పాటిస్తాము. హెబ్రీ. 5:9 చెబుతున్నట్లు:

> [యేసు] తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను (హెబ్రీ. 5:9).

ఈ నేపథ్యములో, హెబ్రీ పత్రిక రచయిత పరలోకమందు యేసు యొక్క కొనసాగుచున్న యాజకత్వ కార్యమును గూర్చి మాట్లాడుతున్నాడు, మరియు దానిలో ఆయన మన పక్షమున చేస్తున్న నిరంతర విజ్ఞాపనము ద్వారా మన రక్షణను కాపాడుచున్నాడు. తమ జీవితములలో ఆయనకు విధేయత



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

చూపువారందరి కొరకు, అనగా నమ్మి పరిశుద్ధాత్మతో నింపబడినవారందరి కొరకు ఆయన ఇలా చేయుచున్నాడు.

విమోచన మరియు విధేయత మధ్య ఉన్న అనుబంధమును మనము పరిగణించుచుండగా, మనము మనస్సులో ఉంచుకోగోరుచున్న విషయము ఇదే: విమోచన దేవుని పట్ల విధేయతను కలిగిస్తుంది, మరియు దేవుని పట్ల విధేయత దేవుని గూర్చి మరియు ఆయన మార్గములను గూర్చిన జ్ఞానమును కలిగిస్తుంది.

పతనము మన జ్ఞానమును కొంతవరకు భ్రష్టము చేసి మనము దేవునికి విధేయతను చూపుటను అసాధ్యము చేసిన విధానమును మరొకసారి జ్ఞాపకము చేసుకోండి. అదే విధముగా, దేవునిని గూర్చిన జ్ఞానమును కలిగించు మన విధేయతను పునరుద్ధరించుట ద్వారా ఒక విధముగా విమోచన పతనము యొక్క శాపమును తిరగవ్రాస్తుంది.

విమోచన దేవునిని గూర్చిన మన జ్ఞానమును పునరుద్ధరిస్తుంది అను వాస్తవము యొక్క వెలుగులో, లేఖనము చాలాసార్లు విమోచనను దేవునిని గూర్చిన జ్ఞానము దృష్ట్యా క్రోడీకరిస్తుంది అను విషయము మనలను ఆశ్చర్యపరచకూడదు. ఈ జ్ఞానములో కొంతవరకు అభిజ్ఞా సంబంధమైన విషయములు, అనగా సువార్త వాస్తవములను తెలుసుకొనుట వంటివి ఉన్నవి. అయితే దానిలో అనుభావిక మరియు అనుబంధ జ్ఞానము కూడా ఉన్నది, ఉదాహరణకు ఒక వ్యక్తి మనకు తెలుసు అని మనము చెప్పుట వంటివి. కీర్తనలు 36:10, దానియేలు 11:32, మరియు 2 యోహాను 1వ వచనము వంటి చోట్ల ఈ బోధను మనము కనుగొంటాము, యోహాను 17:3లో యేసు ప్రార్థించినట్లు:

> అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసు క్రీస్తును ఎరుగుటయే, నిత్య జీవము (యోహాను 17:3).

కాబట్టి, విమోచన కాలములో, మన అంతర్గత మంచితనము మన స్వభావము యొక్క పునరుజ్జీవనములో, మన చిత్తము యొక్క పునరుద్ధరణలో, మరియు దేవునిని గూర్చిన నూతనమైన జ్ఞానములో పునరుద్ధరించబడుతుంది. మరియు ఈ విధముగా మన ఆస్తిత్వములు విమోచించబడుట ద్వారా, మనము సత్క్రియలను చేయు సామర్థ్యమును పొందుకుంటాము: దేవుడు దీవించు కార్యములను గూర్చి మాట్లాడుట, ఆలోచన చేయుట, మరియు అట్టి కార్యములను చేయుట.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# ముగింపు

ఈ పాఠములో మన అస్తిత్వ దృష్టికోణ అన్వేషణను మంచితనము మరియు ఉనికి మధ్య ఉన్న అనుబంధమును చూస్తూ ఆరంభించాము. మనము మంచితనమును చారిత్రికముగా చూశాము, సృష్టి కాలముతో ఆరంభించి మంచితనము దేవుని ఉనికిలో నాటబడియున్నది అని మరియు మానవాళి అంతర్గతముగా మంచిగా సృజించబడినది అని మనము చూశాము. తరువాత, పతనము మానవాళిలోని అంతర్గత మంచితనమును నాశనము చేసి, నైతికముగా మంచి ప్రవర్తనను కలిగియుండుటకు మనలను అసమర్ధులనుగా చేసింది అని చూశాము. మరియు చివరిగా, విమోచన కాలములో, మన అస్తిత్వము యొక్క మంచితనము మనము క్రీస్తునందు రక్షణలోనికి వచ్చినప్పుడు పునరుద్ధరించబడి, మనలను నైతికముగా మంచి ప్రవర్తనను కలిగియుండ సమర్ధులనుగా చేసింది.

ఆధునిక లోకములో బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుటకు మనము కృషిచేయుచుండగా, నిజమైన మంచితనములో మన స్వభావమును దేవుని స్వభావముతో సరిపోల్చి చూచుట భాగమైయున్నది అని గుర్తుంచుకొనుట చాలా ప్రాముఖ్యమైయున్నది. మనము పతనమై పాపముతో నింపబడినవారమై, దేవుని మంచితనమును ప్రతిబింబించుటలో అసమర్ధులమైయున్నాము అనునది దుర్వార్త అయ్యున్నది. అయితే పరిశుద్ధాత్మ మనకు విమోచనను అనువర్తించినప్పుడు, ఆయన మనలో నివసిస్తాడు మరియు మనకు క్రొత్త స్వభావములను అనుగ్రహిస్తాడు కాబట్టి దేవుడు ఆమోదించు మరియు దీవించు విధానములలో జీవించుటకు మనము సమర్ధులమైయున్నాము. మరియు మనము ఈ వాస్తవములను మనస్సులో ఉంచుకొనిన యెడల, మన మహిమగల ప్రభువును సంతోషపరచు విధానములలో మన నైతికమైన ప్రశ్నలకు జవాబులిచ్చుటకు గొప్ప సామర్ధ్యమును మనము కలిగియుంటాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.